# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 193, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -08 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## హింసను ప్రేరేపించే వ్యక్తులకు అక్కడ స్థానం లేదు

భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోన్న తరుణంలో అక్కడి హిందూ ఆలయంపై దాడి జరిగింది.



భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోన్న తరుణంలో మిగతా 2లో

## ఇజ్రాయెల్ భద్రతే నా జీవిత లక్ష్యం

బాధ్యతల తొలగింపుపై స్పందించిన గాలంట్



గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లో హెజ్‌బొల్లాపై పోరు కొనసాగుతున్న వేళ దేశ రక్షణశాఖ మంత్రి యోవ్ గాలంట్ ను తొలగిస్తున్నట్లు ప్రధాని నెతన్యాహు ప్రకటించిన విషయం తెలిసిందే.

## జార్కండ్‌లో కూటమి పార్టీలు ఆరిపోయిన టపాసులు

జార్కండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జార్కండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) నేతృత్వంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు.



రాంచీ: జార్కండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జార్కండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) నేతృత్వంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై మిగతా 2లో

## తితిదే ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం



తిరుమల: తితిదే ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు.అనంతరం శ్రీవారిని బీఆర్ నాయుడు దర్శించుకున్నారు. తొలుత తితిదే ఛైర్మన్‌కు ఆలయ మహాద్వారం వద్ద అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయం లోపలికి వెళ్లిన ఆయన.. భూవరాహ స్వామివారిని దర్శించుకున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ గా బీఆర్ నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు 16 మంది టీటీడీ పాలకమండలి సభ్యులుగా ప్రమాణం చేశారు. శ్రీవారి ఆలయంలో ఉన్న బంగారు వాకిలిలో వీరి చేత టీటీడీ ఈవో శ్యామలరావు ఈ ఉదయం ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనం తరం బీఆర్ నాయుడు, ఇతర సభ్యులు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో బాధ్యతలను స్వీకరించారు. మరోవైపు, వీరితో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎండోమెంట్స్ కమిషనర్ సత్యనారాయణ కూడా బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరిఅంచిన అనంతరం వీరందరూ శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వీరికి ఆలయ అర్చకులు శేష వస్త్రాలను కప్పి వేదాశీర్వచనం పలికారు. ఈ సాయంత్రం అన్నమయ్య భవనంలో కొత్త పాలకమండలి మీడియా సమావేశంలో పాల్గొననుంది.

## ఇవి అందరూ అంటున్న మాటలే
# చంద్రబాబు వ్యాఖ్యలకు జగన్ రిప్లయ్

- సోషల్ మీడియాలో అభ్యంతకర పోస్టులపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం
- ఆడబిడ్డలపై అసభ్య పోస్టులు పెడుతున్నారంటూ చంద్రబాబు ఫైర్
- ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్న జగన్
- సుప్రీం మార్గదర్శకాలు పాటించడంలేదని విమర్శలు



అమరావతి: సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టేవారిని వదిలిపెట్టేది లేదంటూ సీఎం చంద్రబాబు ఇవాళ గట్టి హెచ్చరికలు జారీ చేయగా... వైసీపీ అధినేత జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు వ్యాఖ్యలకు బదులిచ్చే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే చాలు... అక్రమంగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వీళ్ల అఘాయిత్యాలపై ఎవరూ ప్రశ్నించకూడదా? ఆఖరికి వరదసాయంపై నిలదీసినా తప్పుడు కేసులు పెడుతున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక, కరెంట్ చార్జీలు, మద్యం మాఫియాపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా? పోర్టుల ప్రైవేటీకరణపై ఎవరూ ప్రశ్నించకూడదా? ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తుంటే ఎవరూ నిలదీయకూడదా? అంటూ ధ్వజమెత్తారు. "విద్య వద్దు... మద్యం ముద్దు అని ఓ పిల్లవాడు పోస్టు పెట్టాడు. ఆ సోషల్ మీడియా యాక్టివిస్ట్ చెప్పిన మాటల్లో తప్పేముంది? నిజమే కదా... అమ్మ ఒడి ఇవ్వడంలేదు, విద్యా దీవెన ఇవ్వడంలేదు, వసతి దీవెన ఇవ్వడంలేదు. నాన్నకు పుల్లు... అమ్మకు నిల్లు అని ఆ పోస్టులో ఉంది... అందులో ఏం తప్పుంది? చంద్రబాబు గారి అభిమానుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ పోస్టు ఉందని కేసు పెట్టారు. మరో పోస్టును ఫార్వార్డ్ చేసినా కేసు పెట్టారు. జనసేన నేతలతో బలవంతంగా కాళ్లు పట్టించుకుంటున్న టీడీపీ నేతలు... అని ఆ పోస్టులో ఉంది. ఇలాంటివి అన్ని టీవీ చానళ్లలో కూడా వచ్చాయి. ఆ విధంగా వచ్చిన దాన్ని వీళ్లు ఫార్వార్డ్ చేశారంతే! పాపం... వాళ్ల మీద కూడా కేసు పెట్టేశారు. మరో సోషల్ మీడియా యాక్టివిస్టు... చంద్రబాబు, పవన్ విజయవాడ వరదల పేరుతో రూ.534 కోట్ల మిగతా 2లో

## కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పురందేశ్వరి ప్రస్తావించిన అంశాలివే



- ఆస్ట్రేలియా జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారు.
- ఈ సందర్భంగా కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో ఎంపీ పలు అంశాలను ప్రస్తావించారు.
- కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సీపీఎ) సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు.
- ఈ సదస్సులో అర్ధవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.

అమరావతి, : ఆస్ట్రేలియా జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో ఎంపీ పలు అంశాలను ప్రస్తావించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సీపీఎ) సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్ధవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో చేపడుతున్న సానుకూల, ఖచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సదస్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని వెల్లడించారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్ చర్చల్లో పాల్గొంటామని మిగతా 2లో

## అప్పట్లో చంద్రబాబు
# ఏడ్చినంత పనిచేశారు



రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగింది.

ఈ ధర్నాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పాల్గొన్నారు.

లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. డౌన్ డౌన్ కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేశారు.

సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు బిల్లులను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

విజయవాడ, : రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగింది. ఈ ధర్నాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పాల్గొన్నారు. లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. డౌన్ డౌన్ కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేశారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు బిల్లులను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నందుకు నిరసనగా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు. మిగతా 2లో

# హార్టీ కంగ్రాచ్యులేషన్స్ మై ఫ్రెండ్

ట్రంప్ విజయంపై మోదీ స్పందన

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ జోరు

ట్రంప్ విజయం దాదాపు ఖరారు

మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పిద్దాం అంటూ మోదీ ట్వీట్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపు ఖాయమైంది. దీనిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించినందుకు మిగతా 2లో

## ఎవరి మెప్పు కోసం
# ఈ దాపరికాలు?



- ఏపీ హోంమంత్రి అనితపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.
- తిరుపతిలో పదో తరగతి బాలికపై జరిగిన లైంగిక దాడి విషయంపై రోజా స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
- తిరుపతిలో పదో తరగతి బాలికపై లైంగిక దాడి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రోజా
- కేసును పక్కదారి పట్టిస్తున్నందుకు సిగ్గుపడాలంటూ ట్వీట్

ఏపీ హోంమంత్రి అనితపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. తిరుపతిలో పదో తరగతి బాలికపై జరిగిన లైంగిక దాడి విషయంపై రోజా స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'గౌరవ హోంమంత్రి అనిత గారు మరియు ఎస్పీ గారు... ఒక్కసారి మీ గుండె మీద చెయ్యి వేసుకుని ఆత్మపరిశీలన చేసుకోండి. ఆ ఆడబిడ్డ తండ్రి తన బిడ్డకి జరిగిన అన్యాయానికి దోషులను ఉరితీయాలని, తన బిడ్డకు న్యాయం చెయ్యాలని వేడుకుంటుంటే... మిగతా 2లో

## సామాజిక ముఖచిత్రాన్ని
# మార్చే సాహసం

రాష్ట్రవ్యాప్తంగా కుల గణన కార్యక్రమం చేపట్టడం దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ ప్రారంభమైంది.

మెఘా కంపెనీకి కాంట్రాక్ట్ రద్దు.. ప్రభుత్వ కొత్త ప్రతిపాదనలు ఇవే!

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గోదావరి ఫేజ్-2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనులను ప్రభుత్వం రద్దు చేసింది.

**ముఖ్యమంత్రి సహాయనిధికి టీజీసీఏబీ భారీ విరాళం.. చెక్కు అందజేత**





రాష్ట్రవ్యాప్తంగా కుల గణన కార్యక్రమం చేపట్టడం దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 2లో

## కాంగ్రెస్ మేనిఫెస్టోను
# ఫాలో అవ్వడం లేదు.



కాంగ్రెస్‌తన మేనిఫెస్టోను ఫాలో అవ్వడం లేదని, సర్పంచులు నిరసనలు తెలుపుతున్న పట్టించుకోవడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

కాంగ్రెస్‌తన మేనిఫెస్టోను ఫాలో అవ్వడం లేదని, సర్పంచులు నిరసనలు తెలుపుతున్న పట్టించుకోవడం లేదని మిగతా 2లో

## భవిష్యత్ తరాలకు అవగాహన సాధనం
# "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్



తెలంగాణలోని పక్షుల గురించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ సభ్యులచే అనుసంధానం చేయబడిన "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.బుధవారం ప్రజా భవన్ లో హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ సభ్యులచే అనుసంధానం చేయబడిన మిగతా 2లో

# ఇవి అందరూ అంటున్న మాటలే చంద్రబాబు వ్యాఖ్యలకు జగన్ రిప్లయ్

చంద్రబాబు, పవన్ విజయవాడ వరదల పేరుతో రూ.534 కోట్ల ప్రజాధనం లూటీ చేశారని... కేవలం కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకే రూ.23 కోట్లు ఖర్చు అని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఇవి అందరూ అంటున్న మాటలే. ఈ పోస్టు పెట్టినందుకు కూడా కేసు బుక్ చేశారు. తిరుమల ఆలయంలో చంద్రబాబు తలపై పట్టువస్త్రాలు పక్కకు ఒరిగితే.... లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు అసత్యప్రచారం వెంకటేశ్వరస్వామికి కూడా నచ్చలేదు... అందుకే పట్టువస్త్రాలు పక్కకి పడిపోయాయి అంటూ మరో సోషల్ మీడియా యాక్టివిస్టు పోస్టు చేశాడు... పాపం, అంతకంటే అతడేమీ అనలేదు... కానీ అతడిపైనా కేసు పెట్టేశారు. వారం రోజులుగా ఈ తంతు విచ్చలవిడిగా జరుగుతోంది. 101 మందిని బుక్ చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఇష్టం వచ్చినట్టు ఇంటికొచ్చి అరెస్ట్ చేయకూడదు, ఇష్టంవచ్చినట్టు అరెస్ట్ చేసి తీసుకెళ్లకూడదు... ఇలా ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు ఓ ప్రొసీజర్ ఉంది. 41ఏ కింద నోటీసులు ఇచ్చి విచారణ చేయాలి. విచారణ జరిపిన తర్వాత ఒకవేళ నిజంగా అరెస్ట్ చేయాల్సిన అవసరమే వస్తే... ముందు వారెంట్ జారీ చేయాలి, ఆ తర్వాత మేజిస్ట్రేట్ పర్మిషన్ తీసుకోవాలి... ఇవి నేను చెబుతున్నవి కాదు... ఇవి సుప్రీంకోర్టు ఆదేశాలు. కానీ ఎక్కడా ఆదేశాలు పాటిస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. ప్రభుత్వంలో గొంతుకలు నొక్కేసే విధంగా అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలకు పాల్పడుతున్నారు" అంటూ జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు.



### చంద్రబాబును ప్రశ్నించలేక దళిత మంత్రి పై ఫైర్.. పవన్ పై జగన్ విమర్శ..!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా ఈ విషయంలో చంద్రబాబును పవన్ కళ్యాణ్ ప్రశ్నించలేకనే దళిత మంత్రి పై ఫైర్ అయ్యారని చెప్పారు. సొంత నియోజకవర్గం పిఠాపురంలో ఓ మహిళను టీడీపీ నాయకుడు అత్యాచారం చేస్తే పవన్ ఏం చేశారని దుయ్యబట్టారు. సినిమా డైలాగులు మాత్రమే కొడతారని విమర్శించారు. అలాగే సీఎం చంద్రబాబు బావమరిది సొంత నియోజకవర్గం హిందూపురంలో జరిగిన ఘటన పై కనీసం బాధితులను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరామర్శించే స్థాయిలో లేదన్నారు. హోంమంత్రి కూడా తన పక్క నియోజకవర్గంలో తొమ్మిదో తరగతి బాలిక ను ప్రేమోన్మాది నరికి చంపినా కానీ ఆమె పరామర్శించలేదన్నారు. మరోవైపు టీడీపీ అధికారిక వెబ్ సైట్ లో ఫేక్ పోస్టులు పెడుతున్నారని మండి పడ్డారు జగన్. ఇక వైసీపీ సోషల్ మీడియా వారియర్స్ ను అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు.

### ఇక మీరే నా స్పీకర్లు.. మీ ముందే చంద్రబాబును ప్రశ్నిస్తా:

వైఎస్ జగన్ అసెంబ్లీలో మాకు మైక్ ఇస్తే.. వాళ్లను ఎక్కడ ఎండగడతామని కూటమి ప్రభుత్వం భయపడుతోందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన..

### అసెంబ్లీ సమావేశాల నేపథ్యంపై స్పందించారు.

ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చినవాళ్లను ప్రతిపక్షంగా గుర్తించరా?. సమస్యలు చెప్పనీయకుండా ఉండేందుకే మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు?. ప్రతిపక్ష నాయకుడికి మైక్ ఇస్తేనే ప్రజా సమస్యలు చెప్పే అవకాశం ఉంటుంది. కానీ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం కాబట్టి మైక్ ఇవ్వరు. అసెంబ్లీలో మాకు మైక్ ఇచ్చే పరిస్థితి లేదు. మైక్ ఇవ్వనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం ఉపయోగం. అందుకే ఇక నుంచి మీరే నా స్పీకర్లు" అని మీడియా ప్రతినిధులను ఉద్దేశించి వైఎస్ జగన్ అన్నారు. "అసెంబ్లీ సమావేశాల సమయంలో మీడియా ముందుకొస్తాం. మీడియా సమక్షంలోనే ప్రతిపక్షంలా వ్యవహరిస్తూ.. ప్రజాసమస్యలపై చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీస్తాను" అని అన్నారాయన.

# కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పురందేశ్వరి ప్రస్తావించిన అంశాలివే

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.కాగా.. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగే 67వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్(సీపీసీ)లో పాల్గొనేందుకు కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం (నవంబర్ 2) బయలుదేరి వెళ్లారు. ఈ కాన్ఫరెన్స్‌లో 50కిపైగా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.. అలాగే మన దేశం నుంచి ఎంపీ పురందేశ్వరి హాజరయ్యారు. మహిళల సమస్యలు, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపు తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు. ఆస్ట్రేలియాలో జరిగే ఈ సమావేశాల్లో పాల్గొని తిరిగి నవంబర్ 11న ఎంపీ పురందేశ్వరి తిరిగి స్వదేశానికి రానున్నారు.బీజేపీ ఏపీ అధ్యక్షురాలుగా, బీజేపీ సభ్యత్వ నమోదుకు సంబంధించి కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ పురందేశ్వరిని ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈనెల 2న ఆస్ట్రేలియాకు వెళ్లిన పురంధేశ్వరి 10వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో జరిగే సమావేశాల్లో పాల్గొని తిరిగి 11న మన దేశానికి చేరుకోనున్నారు.అలాగే ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా నవంబర్ 3న ఆస్ట్రేలియాకు వెళ్లారు. 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ (సీపీసీ)లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం సిడ్నీ నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ఆర్ఐలు ఎయిర్‌పోర్టులో స్పీకర్‌కు ఘనస్వాగతం పలికారు. అయ్యన్న వెంట కుమారుడు చింతకాయల రాజేశ్, శాసనసభ కార్యదర్శి ప్రసన్నకుమార్ సూర్యదేవర ఉన్నారు. మూసీ ప్రాజెక్ట్‌ను అప్పగించేందుకు సిద్ధమవడం దారుణమని ధ్వజమెత్తారు. నిత్యం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జైలుకు పోతారని మాపై కామెంట్లు చేస్తున్నారని.. కుటుంబ కంపెనీలకు వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి దండుకుంటూ.. మేము జైలుకు పోవాలా అని కేటీఆర్ ప్రశ్నించారు.తెలంగాణ మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ?ప్రెసిడెంట్ కేటీఆర్. మంత్రి పొంగులేటి జైలుకు పోవడానికి రెడీగా ఉండాలని కేటీఆర్ అన్నారు. అలాగే, భారీ స్కామ్‌లు జరుగుతుంటే కేంద్రం ఏం చేస్తోందని ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతాం. బీఆర్ఎస్ తరఫున ఉన్నతాధికారులకు ఇదే మా హెచ్చరిక. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. రేవంత్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణను దోచుకుంటున్నారు. నీటి ప్రాజెక్టుల పేరుతో సీఎం రేవంత్ భారీ కుంభకోణానికి తెర తీశారు. మంత్రి పొంగులేటి, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలు డబ్బులు పంచుకుంటున్నాయిరేవంత్ రెడ్డి అవినీతిపై బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదు. భారీ కుంభకోణాలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?. కేబినెట్‌లో ఉన్న మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారు?. పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉండాలి. వాళ్ళు, వీళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరు?. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా?. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి సిద్ధంగా ఉండాలి.మూసీ ప్రాజెక్ట్ కోసం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నాడు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటాం. మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు జరిగితే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. సెక్యూరిటీ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బయటకు వెళ్తే ప్రజలు తన్నే పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు



అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో సీఎంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో మీటర్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని అనుకోలేదని చెప్పారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలోని ఆరున్నర లక్షల ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా తయారైందని అన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.5 వేల భృతి ఇస్తామని కాంగ్రెస్ పార్టీఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు రూ.2,500 భృతి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అమలుకు సాధ్యంకాని హామీలిచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల పేర్ల జాబితాను ప్రభుత్వానికి ఇస్తే ఇప్పటివరకు వారి కుటుంబాలను ఆదుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. రాబోయే శాసనసభ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుద్యోగులను, రైతులను, వృద్ధులను కూడా మార్పు పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం సీపీఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ కూడా ప్రభుత్వంపై పోరాడటం సంతోషకరమని అన్నారు.

# సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసం

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. దీనిపై సీఎం.. ఆకాశం -భూమి ఏకమై, అవకాశాల్లో సమానత్వం, అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం చేస్తోన్న యజ్ఞం ఇదని తెలిపారు. అలాగే నేడు తెలంగాణ గడ్డ పై మొదలై.. రేపు రాహుల్ సారథ్యంలో దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసం ఇది అని వ్యాఖ్యానించారు.వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్‌సభ్యులు ముందుకు వచ్చారు.ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి భారీ విరాళాన్ని అందజేశారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో టీజీసీఏబీ పాలకవర్గం సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రేవంత్ రెడ్డిని కలిశారు. వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థిక సహాయంగా 1,51,01,116 రూపాయల చెక్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం టీజీసీఏబీ పాలకవర్గం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీసీఏబీ చైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ చైర్మన్ కె.సత్తయ్య, డైరెక్టర్లు సహా తదితరులు హాజరయ్యారు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గోదావరి ఫేజ్-2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనులను ప్రభుత్వం రద్దు చేసింది.గోదావరి జలాలను కొండ పోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు.. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం డిజైన్ చేసిన ఈ డొంక తిరుగుడు పనులను విరమించుకుంది. మెఘా ఇంజినీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ఇంజినీరింగ్ విభాగం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవపురం రిజర్వాయర్, అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుంది. అదే ఖర్చుతో.. గోదావరి ఫేజ్-2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్, అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవపురం చెర్వు నింపుతారు. కేశవపురం చెర్వును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మిస్తారు. అక్కడి నుంచి ఘన్?పూర్?మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేయాల్సి ఉంది. ఆరేండ్లయినా ఈ పనులు ప్రారంభం కాలేదు. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదు. పనులు ఆగిపోయాయి. గత ప్రభుత్వం హయంలో ఈ టెండర్లను దక్కించుకున్న మెఘా కంపెనీ ఈ పనులు చేపట్టకుండా వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని, 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటివరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్?సాగర్, హిమాయత్?సాగర్ నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# భవిష్యత్ తరాలకు అవగాహన సాధనం "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్



"బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ను డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. ఈ పుస్తకము ఆవశ్యకతను హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ కోర్ కమిటీ సభ్యులు భట్టికి వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ సభ్యులు"బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ను రూపొందించడానికి వారు చేసిన కృషిని, వారి అవగాహన కార్యక్రమాలను భట్టి అభినందించారు .హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ ప్రెసిడెంట్ ఆడెపు హరికృష్ణ మాట్లాడుతూ "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ పుస్తకం తెలంగాణ పక్షుల ఆహారం, వలసలు, పరిరక్షణ స్థితి గురించి తెలుసుకోవటానికి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ పుస్తకం విద్యార్థులు, ప్రకృతి ఔత్సాహికులు, విభిన్న ప్రేక్షకులను ప్రత్యేక జీవ వైవిధ్యంతో కూడుకొన్న తెలంగాణ ప్రకృతితో మమేకం కావటానికి ప్రోత్సహిస్తుందన్నారు. మొత్తం 252 ముఖ్యమైన పక్షి జాతులను కలిగి ఉన్న ఈ పాకెట్ గైడ్ తెలంగాణ వ్యాప్తంగా వున్న ప్రభుత్వ పాఠశాలల, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. మాజీ డీజీపీ తేజ్ దీప్ కౌర్ మీనన్ మాట్లాడుతూ పక్షుల పరిశీలనను ప్రోత్సహించడంలో హెచ్ బీపీ యొక్క ప్రత్యేక పాత్రను కొనియాడుతూ ఈ బృందం ఇతర రాష్ట్రాలకు ఒక ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ బృందం ఇప్పటివరకు నిర్వహించిన 490o ఉచిత బర్డ్ వాక్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై పౌరులకు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వారు చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు. ఈ పుస్తకాన్ని రూపొందించడానికి తమ చిత్రాలను అందించిన 30కి పైగా హెచ్ బీపీ సభ్యులైన వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ల సహకారం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా యువతలో పక్షుల పరిశీలనను ప్రోత్సహించటానికి, వాటిని సంరక్షించటానికి ప్రభుత్వ మద్దతుకు హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ బృందం కృతజ్ఞతలు తెలిపారు

# కాంగ్రెస్ మేనిఫెస్టోను ఫాలో అవ్వడం లేదు.



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్రంలోని మాజీ సర్పంచులు గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. కాంగ్రెస్ పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్.. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం, స్థానిక సంస్థల యొక్క మూడంచెల వ్యవస్థకు బాధ్యతలు, నిధులు మరియు స్థానిక అభివృద్ధి పనుల నిర్వహణను అప్పగించడం ద్వారా వాటి గత వైభవంతో పునరుజ్జీవింపబడుతుందని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ సర్పంచ్‌లు నిరసనలు తెలుపుతున్నా స్థానిక సంస్థలను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి ఆరోపణలు చేశారు.

# హింసను ప్రేరేపించే వ్యక్తులకు అక్కడ స్థానం లేదు

అక్కడి హిందూ ఆలయంపై దాడి జరిగింది. దీనిపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. ఈ ఘటన గురించి జస్టిన్ ట్రూడో స్పందించారు. "దేశవ్యాప్తంగా దక్షిణాసియా కమ్యూనిటీల్లో మనం చూసిన హింసాత్మక ఘటన గురించి ఓ విషయం స్పష్టం చేయదల్చుకున్నాను. కెనడాలో హిందూ, సిక్కు సమాజంలో హింసను ప్రేరేపించే, విభజనను సృష్టించే వ్యక్తులకు తావు ఉండదు" అని వెల్లడించారు. అయితే బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయంపై జరిగిన దాడి గురించి మాత్రం ప్రస్తావించలేదు. ఈ దాడి గురించి ఇంతకుముందు కూడా ట్రూడో స్పందించారు. తమ దేశంలో అన్ని మతాలను పాటించే వారి హక్కులను కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ.. కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు. కెనడా హిందువులు ముందుకొచ్చి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.

# ఇజ్రాయెల్ భద్రతే నా జీవిత లక్ష్యం

గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లో హెజ్‌బొల్లాపై పోరు కొనసాగుతున్న వేళ దేశ రక్షణశాఖ మంత్రి యోవ్ గాలంట్ ను తొలగిస్తున్నట్లు ప్రధాని నెతన్యాహు ప్రకటించిన విషయం తెలిసిందే.ఈక్రమంలోనే తన తొలగింపుపై గాలంట్ స్పందించారు.'ఇజ్రాయెల్ భద్రతే నా జీవిత లక్ష్యం. దాదాపు 50 ఏళ్లు ప్రజాసేవలో స్థిరంగా, స్పష్టంగా ఉన్నాను. ఐడీఎఫ్, భద్రతా స్థాపన తర్వాతనే నా వ్యక్తిగత భవిష్యత్తు అని నేను భావించాను' అని గాలెంట్ పేర్కొన్నారు. రక్షణ మంత్రిని బాధ్యతల నుంచి తొలగిస్తూ నెతన్యాహు చేసిన ప్రకటనను ప్రతిపక్ష నాయకుడు బెన్నీ గాట్జ్ ఖండించారు. 'ఇది జాతీయ భద్రతను పణంగాపెట్టే రాజకీయం' అని పేర్కొన్నారు. మరోవైపు నెతన్యాహు తీసుకున్న నిర్ణయం గాజాలోని బందీలపై ఎటువంటి ప్రభావం చూపుతుందోనని ఆందోళన వ్యక్తంచేశారు.

# జార్కండ్‌లో కూటమి పార్టీలు ఆరిపోయిన టపాసులు

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. జేఎంఎం నేతృత్వంలోని పార్టీలు ఆరిపోయిన టపాసులని, బీజేపీ.. రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లే శక్తివంతమైన రాకెట్ అని అభివర్ణించారు. ఆయన రాష్ట్ర రాజధాని రాంచీలోని హతియాలో మంగళవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు."రాష్ట్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారో స్పష్టంగా తెలుస్తోంది. దీపావళి పండుగ ఇప్పుడే ముగిసిపోయింది. జేఎంఎం, కాంగ్రెస్ , ఆర్జేడీ పార్టీలు ఇప్పుడు దీపావళి క్రాకర్స్‌తో కలిసిపోయాయి. కానీ, బీజేపీ మాత్రమే జార?ండ్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లే శక్తిమంతమైన రాకెట్. జేఎంఎం ఆదివాసీల రక్తాన్ని పీల్చుకుంది. వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తోంది. జార?ండ్‌కు చొరబాటుదారులు ఎందుకు వస్తున్నారని నేను హేమంత్ సోరెన్‌ను అడుగుతున్నా. రాష్ట్రంలోని గిరిజన జనాభా 28 శాతానికి ఎందుకు తగ్గిపోయింది?. బీజేపీకి రెండు పర్యాయాలు అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చెందిన రాష్ట్రాల వరుసలో జార?ండ్ నిలబెడతాం. మేం జార?ండ్‌లో ప్రభుత్వాన్ని మార్చడమే కాకుండా వ్యవస్థను కూడా మారుస్తాం"అని అన్నారు.మరోవైపు.. సోమవారం జార?ండ్‌లోని గర్వాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. జేఎంఎం కూటమిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతుగా ఉన్నందుకు జేఎంఎం నేతృత్వంలోని కూటమిని 'చొరబాటుదారుల కూటమి'గా అభివర్ణించారు. "జార?ండ్‌లో బుజ్జగింపు రాజకీయాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతు ఇవ్వడంలో బిజీగా ఉంది. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో గిరిజనుల సంఖ్య తగ్గిపోతుంది. ఇది గిరిజన సమాజానికి, దేశానికి పెనుముప్పు. ఈ సంకీర్ణ కూటమి.. చొరబాటుదారుల కూటమి" అని మోదీ అన్నారు.

# హార్థీ కంగ్రాచ్యులేషన్స్ మై ఫ్రెండ్

హృదయపూర్వక అభినందనలు మిత్రమా అంటూ ట్వీట్ చేశారు. "గతంలో మీ హయాంలో జరిగిన అభివృద్ధి పునాదిగా నేటి మీ విజయం సాకారమైంది. ఈ క్రమంలో భారత్-అమెరికా మధ్య సమగ్ర అంతర్జాతీయ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడం కోసం మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడంపై దృష్టి సారిద్దాం. మన ఇరు దేశాల ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, ప్రపంచశాంతి వికాసానికి, స్థిరత్వానికి, శ్రేయస్సు కోసం కలసికట్టుగా పాటుపడదాం" అంటూ మోదీ ట్వీట్ చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపు ఖాయమైపోయింది. దీంతో రెండోసారి అధ్యక్ష పీఠం ఎక్కేందుకు ఆయన సిద్ధమయ్యారు.అమెరికా అధ్యక్షుడి ఎన్నికల్లో విజయం సాధించి, మరోసారి బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. చారిత్రాత్మక ఎన్నికల్లో విజయం సాధించిన నా మిత్రుడు ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు అని ట్విటర్‌లో పేర్కొన్నారు.'మీ గత పదవీకాలంలో సాధించిన విజయాల మాదిరి.. ఈసారి కూడా భారత్, అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు మా సహకారాన్ని పునరుద్ధరించడానికి ఎదురుచూస్తున్నాను. ఇద్దరం కలిసి ఇరు దేశాల ప్రజల అభివృద్ధికి, ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును పెంపొందించడానికి కృషి చేద్దాం' అని పేర్కొన్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు శుభాకాంక్షలు తెలిపారు.' గొప్ప పునరాగమనంతో చరిత్ర సృష్టించినందుకు ప్రియమైన డోనాల్డ్, మెలానియా ట్రంప్‌కు అభినందనలు. యూఎస్ వైట్ హౌస్‌కు మీరు తిరిగి రావడం అమెరికాకు కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. ఇజ్రాయెల్-యూఎస్ మధ్య శాశ్వతమైన మైత్రిని పునరుద్ఘాటిస్తుంది. ఇది నిజమైన స్నేహానికి అందిన భారీ విజయం' అని కొనియాడారు.ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో డోనాల్డ్ ట్రంప్‌కు తన అభినందనలు చెప్పారు. యూఎస్‌తో కలిసి పనిచేసేందుకు, తమ సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ' కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు శుభాకాంక్షలు. రాబోయే నాలుగు సంవత్సరాలు కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. పరస్పర గౌరవం, ఆశయంతో ఇరు దేశాల శాంతి, శ్రేయస్సు కోసం కృషి చేసేందుకు ఎదురు చూస్తున్నా' అని తెలిపారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని బుధవారం అభినందనలు తెలిపారు. ట్రంప్ గెలుపు రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయనుందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆమె స్పందిస్తూ.. ట్రంప్‌కు హృదయ పూర్వక అభినందనలు. ఇటలీ, యూఎస్ మధ్య తిరుగులేని మైత్రి ఉంది. ఈ వ్యూహాత్మక బంధం ఇప్పుడు మరింత బలపడుతుందని నేను నమ్ముతున్నాను' అని పేర్కొన్నారుకాగా అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజార్టీ మార్కు 270. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం అధికారాన్ని చేపట్టడానికి కావల్సిన మ్యాజిక్ ఫిగర్‌కు 266 ట్రంప్ అతి చేరువలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 224 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు. ట్రంప్ విజయంతో ఓ వైపు రిపబ్లికన్లు సంబరాలు మొదలు పెట్టగా.. కమలాహారిస్ మాత్రం నేటి తన ప్రసంగాన్ని రద్దు చేసుకున్నట్లు ప్రకటించారు.

# అప్పట్లో చంద్రబాబు ఏడ్చినంత పనిచేశారు

ఇది హై ఓల్టేజీ షాక్ కాకపోతే ఏమిటి అని ప్రశ్నించారు. ఈనెల నుంచి ఆరు వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు.

మిమ్మల్ని గెలిపించడమే పాపమా

మరో 11 వేల కోట్ల రూపాయల భారం కూడా త్వరలోనే ప్రజలపై మోపేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొత్తం 17 వేల కోట్ల రూపాయలను ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీల పేరుతో వసూలు చేయబోతున్నారన్నారు. "ప్రజలు ఏం పాపం చేశారు.. మీకు ఓట్లు వేసి గెలిపించడమే పాపమా" అంటూ నిలదీశారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారని... 35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పని చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే ఈ భారాలు ఉండేవి కాదని, 30 శాతం ఛార్జీలు తగ్గించే వాళ్లమని నాడు చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వంపై ఇన్ని మాటలు మాట్లాడిన చంద్రబాబు.. నాలుగు నెలల్లోనే 17వేల కోట్ల భారం ప్రజలపై ఎలా మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు."నాలుగు రూపాయలకు కొనాల్సిన కరెంటును 9 రూపాయలకు జగన్ కొన్నారని మీరే చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఇన్ని తప్పులు చేస్తే.. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ఆ ప్రభుత్వం తప్పులు చేస్తే.. విచారించి వారిని శిక్షించాలే గానీ, ప్రజలపై భారాలు మోపడం ఏమిటి. నిత్యావసర వస్తువులు పెరిగాయి. వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఈ పరిస్థితులలో ప్రజలపై ఇన్ని వేల కోట్లు భారం మోపడం తగునా. పదేళ్లుగా మన ఎంపీలు అందరూ బీజేపీకే ఊడిగం చేస్తున్నారు. మరి ఏపీ ప్రజలకు కష్టం వస్తే.. బీజేపీ ఎందుకు ఆదుకోవడం లేదు.

# ఎవరి మెప్పు కోసం ఈ దాపరికాలు?



ఆయన ఆవేదన మీకు కనిపించడం లేదా? ఆ తండ్రి బాధ మీకు కనిపించలేదా? ఎవరి మెప్పు కోసం ఈ దాపరికాలు? వాస్తవాలు దాచి కేసును పక్కదారి పట్టిస్తున్నందుకు సిగ్గు పడండి' అని రోజా ట్వీట్ చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వరుస దాడుల ఘటనలు కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఏపీలో జరుగుతున్న అఘాయిత్యాలపై మాజీ మంత్రి రోజా స్పందించారు.రాష్ట్రంలో రోజురోజుకు బాలికలపై లైంగిక దాడి ఘటనలు పెరిగిపోతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి రోజా హెం మంత్రి అనిత పై ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు.ఇటీవల తిరుపతి జిల్లాలో పదో తరగతి బాలికపై జరిగిన లైంగిక దాడి విషయం పై రోజా స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "గౌరవ హోంమంత్రి అనిత గారు మరియు ఎస్పీ గారు.. ఒక్కసారి మీ గుండె మీద చెయ్యి వేసుకుని ఆత్మపరిశీలన చేసుకోండి. ఆ ఆడబిడ్డ తండ్రి తన బిడ్డకి జరిగిన అన్యాయానికి దోషులను ఉరి తీయాలని, తన బిడ్డకు న్యాయం చేయాలని వేడుకుంటుంటే.. ఆ తండ్రి ఆవేదన మీకు కనిపించడం లేదా? ఆ తండ్రి బాధ మీకు కనిపించలేదా? ఎవరి మెప్పు కోసం ఈ దాపరికాలు? వాస్తవాలను దాచి కేసును పక్కదారి పట్టిస్తున్నందుకు సిగ్గు పడండి" అంటూ మాజీ మంత్రి రోజా మండిపడ్డారు.ఏపీలో హోంమంత్రి వంగలపూడి అనితపై మండిపడ్డారు మాజీ మంత్రి ఆర్కే రోజా. తిరుపతిలో పదోతరగతి బాలికపై జరిగిన లైంగిక దాడి విషయంలో అనిత చేసిన వ్యాఖ్యలపై రోజా ఆవేదన వ్యక్తం చేశారు. మీ గుండె మీద చెయ్యి వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారికి కోరారు.మాజీ మంత్రి రోజా ట్విట్టర్ వేదికగా.. హోంమంత్రి అనిత, ఎస్పీ ఒక్కసారి మీరు మీ గుండె మీద చెయ్యి వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోండి.

## అల్లూరు సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం ఎటపాక మండలం తోటపల్లి పంచాయతీ



ఎటపాకన /నవంబర్ 07(జనం రిపోర్టర్): కుసుమనపల్లి గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం కన్నా తండ్రి ఇటీవల మరణించారు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్సీ



అనంత బాబు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి . అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం చింతూరు మండలం చింతూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎంఎల్సి అనంత బాబు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిచ్చడి మురళి ఎంపీపీ సవలం అమల మండల కన్వీనర్ రామలింగారెడ్డి . చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య కు మాతృవియోగం



రేపల్లె /నవంబర్ 07(జనం రిపోర్టర్): నగరం మండలం ఎంపీపీగా పనిచేస్తున్న చింతల శ్రీకృష్ణయ్యకు బుధవారం రాత్రి మాతృ యోగం జరిగింది మృతురాలు చింతల అచ్చమ్మ మృతి చెందటంతో నగరం మండలం ఈదుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుపుకున్నాయా మండలంలోని ప్రముఖులు అచ్చమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు ఈదుపల్లి వెళ్లి మృతురాలు చింతల అచ్చమ్మకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్యకు సానుభూతిని తెలియజేశారు కుటుంబ సభ్యులందరికీ సానుభూతిని తెలియజేశారు సానుభూతిని తెలియజేసిన వారిలో గద్దం రాధాకృష్ణమూర్తి మోపిదేవి వెంకట హరినాథ్ బాబు ప్రసాదం వాసుదేవ అల్లం శెట్టి శ్రీనివాసరావు పెద్దపల్లి జాన్ హానొక్ చిమట బాలాజీ చిత్రాల ఓబేదు తదితరులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈదుపల్లి గ్రామంలో ఎంపీపీ శ్రీ చింతల శ్రీకృష్ణయ్య గారి తల్లి శ్రీ చింతల అచ్చమ్మ గారి మృతదేహాన్నీ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రివర్యులు మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ మోపిదేవి వెంకటరమణ రావు గారు

## ఆదివాసీ కంటక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన మాట నాడు ఎమ్మెల్యే గా ఇచ్చిన మాట మంత్రి గా మర్చిరా

డా జాడి రామరాజు నేత



/నవంబర్ 07(జనం రిపోర్టర్): హన్మకొండ జిల్లా కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా శాఖ మంత్రి అధికారం వచ్చే వరకు ఆదివాసీ ఆడబిడ్డ ను మీకోసం నా శ్వాస ద్వాశ అని మాట్లాడిన నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి నాడు ఇచ్చిన మాట మర్చిపోయారా అన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో విధులు నిర్వహిస్తున్నారు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధిశిశు సంక్షేమ శాఖ మంత్రి సొంత గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన 92,000 మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రమే తేదీ 04- 11- 2024 రోజున నెల నెల జీతాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ద్వారా సర్క్యులర్ విడుదల చేయడం జరిగింది మిగతా విద్యా, వైద్య శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కనబడుట లేదా.అన్నారు గిరిజన గురుకుల పాఠశాలలో దాదాపుగా 2500 కస్తూరిబాయ్ పాఠశాలలో 1800 మంది, సర్వ శిక్ష అభియాన్లో సిఆర్పి లుగా 200 మంది అదేవిధంగా ఏటూరు నాగారం, భద్రాచలం, ఉట్నూర్ ఐటిడిఏ ల పరిధిలో తెలంగాణ రాష్ట్రం మొత్తం దాదాపు 20 సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్న 2000 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు, విద్యార్థులకు వంట చేసే 300 మంది కాంటిజెంట్ వర్కర్లు కు విద్యార్థుల పట్ల పరిసరాల శుభ్రత, ఆరోగ్యం చూసుకునే 300 మంది ఏఎన్ఎం లకు నెలనెలా జీతాలు రాక ఎప్పుడు వస్తాయో తెలియక 8 నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారమై అనేక ఇబ్బందులకు గురవుతున్న ఆదివాసీ బిడ్డా గా అడవి పోరాటం చేసిన అక్కగా పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 92 వేల మంది నెల నెల ఇవ్వడం మంచిదే కానీ ఔట్ సోర్చింగ్ కంటక్ట్ బేసిక్ ఉద్యోగాలు చేసే అందరికి వర్తించేలా సర్కిలేషన్ ఇస్తే బాగుండేదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిది డా జాడి రామరాజు నేత అన్నారు ..ఇప్పటికైనా కాంటాక్ట్ బేసిక్ ఉద్యోగం చేస్తున్నా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ఉద్యోగులే అని గుర్తించి రెగ్లర్అయ్యే విదంగా చూడాలని అదేవిదంగా ప్రతి నెల జీతాలు వచ్చే విదంగా చూడాలని బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## మృతుని కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ..మాజీ సర్పంచ్



/నవంబర్ 07(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో గత వారం రోజుల క్రితం కావేరి మల్లయ్య 70 వయసు అనారోగ్యం కారణం గా మృతి చెందిన కావిరి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించి మృతులు కుటుంబ సభ్యులకు 25 కేజీ ల బియ్యం బీజేపీ మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం దళిత మోర్చా మండల అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య మహిళా మోర్చా అధ్యక్షురాలు పనుగంటి సంగీత బీజేవైఎం మండల అధ్యక్షులు జనగాం ఆనంద్ కావేరి మల్లయ్య కుటుంబసభ్యులుపాల్గొన్నారు

## ధాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు.....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం /నవంబర్ 07(జనం రిపోర్టర్): జిల్లాలో దాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ నెంబర్ 7995050781 కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్ కు 7995050780 సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## 30వ. డివిజన్ మల్లిఖార్జున నగర్ లో 12లక్షల వ్యయంతో కల్వర్ట్ నిర్మాణం....

-నగర మేయర్ బంగి అనిల్ కుమార్....



రామగుండం /నవంబర్ 07(జనం రిపోర్టర్): కల్వర్ట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ 30వ. డివిజన్ మల్లిఖార్జున నగర్ లో నిర్మాణంలో ఉన్న కల్వర్ట్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ప్రజల సౌకర్యార్థం పట్టణ ప్రగతి నిధులతో రూ 12.00 లక్షల వ్యయంతో ఈ కల్వర్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కల్వర్ట్ నిర్మాణం పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ఆనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సింగరేణి ఆర్ జి వన్ కమ్యూనిటి హాల్ లో దివ్యా%శీ%గులకు ఉపకరణాలు పంపిణీకి అర్హులను ఎంపిక చేయడానికి నిర్వహిస్తున్న శిబిరాన్ని మేయర్ సందర్శించారు. అర్హులైన శారీరక వికలాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లను త్వరలో శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో అర్హులైన వారందరికీ పరిమితి లేకుండా ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సంక్షేమ శాఖకు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్ రావు, వికలాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య , ఐసిడి ఎస్ సి డిపిఓ అలేఖ్య , వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం ఎల్లాపూర్ లో ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన బిల్లా ఉదయ్ రెడ్డి



హసన్ పర్తి మండలం /నవంబర్ 07(జనం రిపోర్టర్): వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి పి. ఏ. సి. ఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి ఆధ్వర్యంలో 65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఐకెపి సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఎల్లాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో రైతులందరికీ మేలు జరగాలని రుణమాఫీ మాఫీ చేయడం జరిగింది. రైతు పండించిన సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ బొనస్ ప్రకటించి ప్రజా ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలుపుటకు ఇది నిదర్శనం. దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి ,ఎల్లాపూర్ గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు బొద్ది రెడ్డి శ్రీకాంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నేదునూరి సునీల్ , భాష బోయిన కుమారస్వామి,ఎర్ర ప్రకాష్, గోలి వెంకట రంగారెడ్డి , నేదునూరి శ్రీనివాస్, సాంబయ్య, ఎరుకొండ శ్రీనివాస్,గోపరాజు కుమారస్వామి,మోతే మధుసూదన్ రెడ్డి ,సంపత్, బొద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గంగిళ్ళఈశ్వర్ రెడ్డి, గోలి శ్రీధర్ రెడ్డి , మండ రాజయ్య, మండ బాబు, వెంకటేశ్వర్లు, సీఈఓ శ్రీనివాసరెడ్డి ,రంజిత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## నేడు కురుమూర్తి స్వామి (ప్రధాన ఘట్టం) ఉద్దాల ఉత్సవం

### తరలిరానున్న ఐదు లక్షల మంది భక్తులు

### భక్తుల సౌకర్యార్థం పటిష్ట చర్యలు చేపట్టిన దేవస్థాన చైర్మన్

### జాతరలో బందోబస్తు చేపట్టిన పోలీసు యంత్రాంగం

### ఐదు లక్షలకు పైగా (లడ్డు) ప్రసాదం తయారీలో నిమగ్నమైన సిబ్బంది



అమరచింత (చిన్నచింతకుంట) వనపర్తి జిల్లా /నవంబర్ 07(జనం రిపోర్టర్): పాలమూరు జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మపురం గుట్టలో వెలసిన కలియుగ వెంకటేశ్వర స్వామి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో నేడు ప్రధాన ఘట్టం ఉద్దాల ఉత్సవం (స్వామి పాదుకలు) అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుండే కాక కర్ణాటక, మహారాష్ట్రల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు. ఈ నేపథ్యంలో దేవస్థానం చైర్మన్ పోలీస్ యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టింది. దాదాపు 5 లక్షల మంది హాజరవుతారని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే జాతర ప్రాంతంలో భక్తులకు మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులను ఏర్పాటు చేశారు. భక్తులు కురుమూర్తి స్వామికి దాసంగం పెట్టే సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు.దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతున్న నేపథ్యంలో లడ్డు ప్రసాదంలో ఎలాంటి కొరత లేకుండా సిబ్బంది లడ్డు తయారీలో నిమగ్నమయ్యారు. 11 సంవత్సరాలుగా లడ్డు తయారు చేస్తున్న గుత్తేదారు గుబ్బ శ్రీనివాసులు మాట్లాడుతూ లడ్డు తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నామని అన్నారు. సన్ ఫ్లవర్ ఆయిల్ తో పాటు ప్రతి ఒక్కటి నిబంధనల ప్రకారం వేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఐదు లక్షల మందికి పంపిణీ చేసేందుకు లడ్డులు తయారు చేసే పనిలో తమ సిబ్బంది ఉన్నట్లు శ్రీనివాసులు తెలిపారు.

## నీకేం కావాలో నువ్వే తెలుసుకోవాలి

మోటివేషనల్ స్పీకర్ కేవీ.ప్రదీప్...



పొన్నూరు /నవంబర్ 07(జనం రిపోర్టర్): విద్యార్థులు తమ జీవితంలో ఏం కావాలో వాళ్లే తెలుసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఫిల్మ్, టెలివిజన్ యాక్టర్ కేవీ. ప్రదీప్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బీటెక్ నాలుగో సంవత్సరం విద్యార్థులకు " టేక్ ఆఫ్ టు టేక్ ఓవర్" అనే అంశంపై మోటివేషనల్ సెషన్ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఫిల్మ్, టెలివిజన్ యాక్టర్ కేవీ. ప్రదీప్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే విలువలు, బలం, వైఖరి, నైపుణ్యాలు, జ్ఞానం అనే ఐదు లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. యూనివర్సిటీలో చివరి సంవత్సరం చదువుతున్నప్పుడు జరిగే క్యాంపస్ డ్రైవ్లోనే ఉద్యోగం సాధిస్తే చాలా వరకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. విద్యార్థులందరూ మీలో ఉన్న భావాలను ఇతరులతో పంచుకుని మెప్పించినట్లైతే కమ్యూనికేషన్ స్కిల్స్లో మీరు ముందంజలో ఉన్నట్లు భావించాలన్నారు. వీలైనంత వరకు సోషల్ మీడియా మాధ్యమాలను పరిమిత సమయం విధించుకుని వినియోగించాలన్నారు. ప్రస్తుతం కంపెనీలన్నీ ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ 4.0ను అనుసరిస్తున్నందు వలన విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను వేగంగా నేర్చుకునేవారే జీవితంలో ముందుకు రాగలరన్నారు. అంతేకాకుండా ఇంటిగ్రిటీ, నిజాయితీ, టెక్నికల్ స్కిల్స్, స్మార్ట్ థింకింగ్, పాజిటివ్ మెంటల్ ఆటిట్యూడ్, లీడర్షిప్ లక్షణాలు, నెట్ వర్కింగ్, కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్, సబ్జెక్ట్ మీద పట్టు, బాడీ లాంగ్వేజ్ మీద కూడా పట్టు సాధించాలన్నారు. విద్యార్థుల ఎదుగుదలను చూసి కన్న తల్లిదండ్రులు సంతోషపడేలా ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించిన తర్వాత సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడం కూడా చాలా ముఖ్యమన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరచింత నుండి వనపర్తికి నేరుగా బస్సులు నడపాలి.. డిఎంకు సిపిఎం వినతి



అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 07(జనం రిపోర్టర్): అమరచిత నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి నేరుగా బస్సులు నడపాలని వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ కు సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బర్. అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్. సిపిఎం జిల్లా కార్యదర్శి జిఎస్, గోపి డి.బాల్ రెడ్డిలు గురువారం వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ తో పై సమస్యను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నుండి నేరుగా వనపర్తి జిల్లా కేంద్రానికి ప్రతి గంటకు ఒక బస్సు ఉన్నప్పటికీ, అమరచింత మున్సిపాలిటీ మండల కేంద్రం నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి మాత్రం నేరుగా బస్సులు లేకపోవడం వల్ల. వివిధ సమస్యలపై ప్రజల జిల్లా కేంద్రానికి వెళ్లాలన్న. విద్యార్థినీ విద్యార్థులు చదువుల నిమిత్తం వనపర్తి జిల్లా కేంద్రానికి పోవాలన్న తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను గుర్తించుకొని వెంటనే అమరచింత నుండి నేరుగా వనపర్తి జిల్లా కేంద్రానికి బస్సులో నడపాలని డిపో మేనేజర్ ను డిమాండ్ చేశారు.

## మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి: కమిషనర్.



పొన్నూరు /నవంబర్ 07(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు గురువారం19, 23వ వార్డుల్లో పర్యటించారు. 23వ వార్డులో నూతనంగా నిర్మించిన డా: బిఆర్ అంబేద్కర్ పార్కును పరిశీలించినారు. పార్కులో ఏర్పాటుచేసిన వ్యాయామ పరికరాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు జిమ్ము పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 19వార్డు యానాది సంఘం లొ పర్యటించి శానిటేషన్ , వాటర్ సప్లైపనులను పురపాలక సంఘ సిబ్బంది వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా! లేదా! అని అక్కడ నివసిస్తున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బాపట్ల రోడ్డు లో జరుగుచున్న రోడ్డు విస్తరణ పనులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ హైస్కూల్ విద్యార్థికి రాజ్య పురస్కార్ అవార్డు ప్రధానం



పొన్నూరు /నవంబర్ 07(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని శ్రీరామ మున్సిపల్ హై స్కూల్ 8వ తరగతి స్కౌట్స్ విద్యార్థికి గురువారం విజయవాడలోని రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా రాజ్య పురస్కార్ స్కౌట్ అవార్డును అందుకున్నారు. 75వ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ను ప్రధానం చేసింది. గుంటూరు జిల్లాలో పది మంది విద్యార్థులతో పాటు తమ పాఠశాల విద్యార్థి దుర్గారావు కు అవార్డు రావడం హర్షణీయమని పాఠశాల హెచ్ఎం కాకుమాను లాజర్ బాబు మీడియాకు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి శిక్షణ పొందుతూ రాజ్య పురస్కార్ పరీక్షల్లో అర్హత సాధించిన దుర్గారావు ను ఆయన అభినందించారు. పాఠశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులు దుర్గారావుకు అభినందనలు తెలిపారు. బీసీ హాస్టల్లో ఉంటూ రాజ్య పురస్కార్ అవార్డు కు దుర్గారావు ఎంపికవటం సంతోషమని బీసీ హాస్టల్ వార్డెన్ నాయుడు వీరాస్వామి హర్షం వ్యక్తం చేశారు.

## వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది

నేదునూరి జ్యోతి భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



హసన్ పర్తి మండలం /నవంబర్ 07(జనం రిపోర్టర్): దేశంలో పెట్టుబడిదారీ భూస్వామ్య అవశేషాలతో ఫాసిస్టు పాలన అన్ని వర్గాల ప్రజలపై రాజ్యాంగ సంస్థలపై తీవ్రమైన పైశాచిక దాడులను దోపిడీ అణచివేతలను కొనసాగిస్తున్న నేపథ్యం లో వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు సామాజిక న్యాయ పోరాటాలు ఐక్య పోరాటాలు కొనసాగించవలసిన ఆవశ్యకత ఆసన్నమైందని నేదునూరి జ్యోతి తెలిపారు గురువారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల పార్టీ కార్యాలయం ఎన్నం రాధా అధ్యక్షతలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా స్థాయి సమావేశంలో హాజరై మాట్లాడుతూ దళితులుగా వెనుకబడిన తరగతులుగా మహిళలుగా భిన్న సెక్షన్లుగా పోరాటాలు కొనసాగిస్తున్న సామాజిక శక్తులు వర్గ పోరాట శక్తితో మమేకమై పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు ఐక్యత పోరాటాలు అవసరమన్నారు దోపిడీ పాలకవర్గాల రాజ్యాధికారాన్ని కూలదోసి సమ సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మహిళా సమస్యలతో పాటు సకల సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు శ్వేత సౌదంలో కమలా హారీష్ ఓడిపోవడానికి పురుష అహంకార ఆధిపత్య ధోరణి కారణము ఒకటి అని పేర్కొన్నారు భూమి సంపద దేశములోని ఆధిపత్య శక్తుల ఆధీనంలో చేరిపోయి సామ్రాజ్యవాదంతో జతకట్టి ప్రజా పోరాటాలని అనిచి వేయ చూస్తున్న పాలకులు అంతమయ్యే రోజు ఎంతో దూరం లేదన్నారు గ్రామస్థాయి నుంచి మహిళా సంఘాన్ని నిర్మించి మహిళా హక్కుల పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల శాంత,ఎస్ గంగామణి, సాంబార్ సంతోష, శిరీష,ఆర్ లక్ష్మి,ఎస్ స్వప్న,గా.మాధవి మానస, దేవిక.శ్యామల. కళావతి తదితరులు పాల్గొన్నారు

## వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 07(జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు, 23వ వార్డు ఆలంపల్లిలో



వాటర్ సప్లై పైప్ లైన్ పనులను మరియు సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు పనులను చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అలాగే 24వ వార్డులో యుజిడి పైప్ లైన్ పనులు మరియు మ్యాన్ హెూల్స్ ఏర్పాట్ల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు కిరణ్ పటేల్, కలాల్ ప్రభావతి, డిఈ రాకేష్ రెడ్డి, నాయకులు సదానంద్ రెడ్డి, సురేష్ గౌడ్, సర్ఫరాజ్, ఆనంద్, జాకీర్, సిద్దిక్, ఇర్ఫాన్, అజీ పాషా, రజాక్, బాబ్జీ, ఉమాకాంత్, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసు పాల్గొన్నారు.

## రామటెంకి ప్రభాకర్ వర్ధంతికి హాజరైన సమతా సైనికులు....



రామగుండం **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మేడిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ,రామటేంకి ప్రభాకర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ ఎస్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులతో హాజరై, ప్రభాకర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రామటెంకీ ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన కనీస వైద్యం సదుపాయం కూడా ఈ పాలకులు, పేద ప్రజలకు అందించడం లేదన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించకనే ప్రభాకర్ మృతి చెందాడని ఆరోపించారు . ఆర్థిక పరిస్థితి బాగుండి ఉంటే నేడు ప్రభాకర్ బ్రతుకుండి ఉండేవాడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద ప్రజలకు రాజ్యాంగం కల్పించిన కూడు, గుడ్డ , విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభాకర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కోరుతూ వారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముదిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చింతల శ్రీనివాస్, చందనగిరి కుమార్, జిమ్మిడి శ్రీనివాస్ తోపాటు మృతుని కుటుంబ సభ్యులు రామటెంకి రాకేష్, రామటెంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కారించండి నూటా నాలుగు సిబ్బంది



**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనుబంధంగా పనిచేస్తున్న నూట నాలుగు సిబ్బంది ఈరోజు మాచవరం ఎమ్మార్వో గారికి ఎంపిడీవో గారికి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు గత 16 సంవత్సరాలుగా నూట నాలుగు ద్వారా ప్రజలకు సేవలు అందజేస్తూ ఉన్నాం గత నాలుగు సంవత్సరాలుగా అరబిందో సంస్థ ద్వారా అతి తక్కువ జీతం ఇస్తున్నారు. అది కూడా రెండు మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. మాకు ఈ ప్రభుత్వంలో మా కష్టానికి తగిన వేతనం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈరోజు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమాన్ని తెలియజేస్తున్నాం. ఈనిరసన కార్యక్రమాలు పద్నాలుగు రోజులు సంబంధిత అధికారులకు అందజేస్తాం. మా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని ఎడల తదుపరి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నూటనాలుగు సిబ్బంది తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో డ్రైవర్ రవీంద్ర .డేటా ఆపరేటర్ అశోకు పాల్గొన్నారు.

## సిసి రోడ్ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే,



పటాన్చెరు నియోజకవర్గం **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ మరియు శ్రీ సాయి నగర్ కాలనీ లో సుమారు 61.50 లక్షల సీసీ రోడ్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని శంకుస్థాపన చెయ్యడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ కోరిక మేరకు కాలనీ లలో పర్యటించిన ఎమ్మెల్యే,వారితో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్,ఏఈ ప్రభు,ఇరు కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి,శంకర్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,రాజ్ కుమార్,రాజుగౌడ్,వీరిశెట్టి,గోవర్ధన్ రెడ్డి,విట్టల్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,శంకర్,వెంకట్ రామ్ రెడ్డి,ఐలేష్ ఐలాపూర్,కావలి శ్రీరాములు, అంజయ్య,శంకర్,మహిళలుతదితరులు పాల్గొన్నారు.



### అన్ని వర్గాల,కులాల అభ్యున్నతే
## ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత



హసన్ పర్తి మండలం **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** భారతదేశం చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టలేని నూతన విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిందని,ప్రజలందరు కులగణన సర్వే కు సహకరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట 62 వ డివిజన్ కాజీపేట చౌరస్తా లో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన సమగ్ర సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.పశ్చిమ నియోజకవర్గం పరిధిలో మొత్తం సుమారు 72500(2011 లెక్కల ప్రకారం )కుటుంబాలకు 527మంది సర్వే అధికారులను ఏర్పాటు చేశామని, 31మంది సూపర్వైజర్ లను నియమించామని ప్రజలందరు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రాజాలి, మాజీ కార్పొరేటర్లు శివశంకర్, మోహన్ రావు,గుంటి కుమార్,సుంచు అశోక్, అధికార ప్రతినిధి ఎండి అంకుస్,డివిజన్ అధ్యక్షులు షేక్ అసర్,సంతోష్, సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్, దొంగల కుమార్ పిండి రమేష్,భైరబోయిన రమేష్, బొందాలు, సుదీర్,కనుకుంట్ల కృష్ణ,నన్నెబోయిన బాబురావు,శివ రాం,మాచర్ల జయాకర్,భరత్, ఓజ్జా కరుణాకర్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎస్ ఇ ప్రవీణ్ చంద్ర, అడిషనల్ కమిషనర్ జోన, ఎమ్మార్వో భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దాం




నార్పల **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం ప్రతి వాలంటీర్ కృషి చేయాలని డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఆర్థిక అక్షరాస్యతతో పాటు, డిజిటల్ అక్షరాస్యత పై కూడా అవగాహన పెంచుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, వయోజన విద్య జిల్లా అధికారి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వయోజన విద్య అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ.. సంపూర్ణ అక్షరాస్యత సాధనలో మహిళలు కీలకమని, డ్వాక్రా మహిళలు ఆర్థిక అక్షరాస్యతతో పాటు, డిజిటల్ అక్షరాస్యత పై కూడా అవగాహన పెంచుకోవాలని కోరారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం ప్రతి వాలంటీర్ అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగావతి, ఎంఈఓ నారపరెడ్డి, వయోజన విద్య సూపర్వైజర్ ఉషా, వెలుగు ఏపిఎం తిప్పమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునాలిని, మధుమాలిని, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

# నవాబుపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన మల్టీ జోన్ ఐ జి పి... వి సత్యనారాయణ. ఐపీఎస్..!!

ఐ జి పి ... వి సత్యనారాయణకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి..!!

నేరస్థులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలి...!!

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం అందించాలి.

-మల్టీ జోన్ -2, ఐ జి పి.. సత్యనారాయణ, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** మల్టీ జోన్-2, ఐ జి పి వి. సత్యనారాయణ, ఐపీఎస్ ఈ రోజు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఐ జి కి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పుష్పా గుచ్చం ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. పోలీస్ పోలీస్ అధికారులతో ఐ జి కి గౌరవవందనం ఇవ్వడం జరిగింది. అనంతరం ఐజి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. అనంతరం ఐజి పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి పోలీస్ స్టేషన్ ఫైల్స్ ను పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని అన్నీ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని వాటి యొక్క స్థితిగతులపై చర్చించారు. ఇట్టి కార్యక్రమం లో ఐ జి మాట్లాడుతూ ఎటువంటి ఫైల్ పెండింగ్ లో పెట్టరాదని ప్రతి కేసులోని నేరస్థునికి శిక్ష పడేవిదంగా చర్యలు తీసుకోవాలని, ఇన్వెస్టిగేషన్ అధికారి క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయాలని నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకూడదని తెలియజేశారు. కేసుల ఛేదనలో మంచి ప్రతిభ కనబరుస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకోరవలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే న్యాయం అందించి, జిల్లాలో ప్రజలకు పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించాలని అన్నారు.పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. పోలీస్ శాఖలో అమలు పరుస్తున్న వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క పోలీసు సాంకేతికంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నూతన సాంకేతిక విషయాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటువంటి నేరాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని బ్లూ కోల్ట్స్ , పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వారు విజిబుల్ పోలీసింగ్ చేయాలని ప్రతి రోజు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అవసరమైతే రౌడీ సీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు,సైబర్ నేరాలు జరగకుండా ప్రజలలో అవగాహన పెంచాలని ఐ జి తెలియజేయడం జరిగింది. ఐ జి పోలీస్ అధికారులు,సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చాలని,పోలీస్ స్టేషన్ పరిసలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , మోమిన్ పేట్ ఇన్స్పెక్టర, నవీన్ కుమార్,నవాబ్ పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్, మోమిన్పేట్ ఎస్సై అరవింద్,, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.




## పెట్రోల్ బంకుల్లో తనిఖీలు.

పెట్రోల్ బంక్ లో తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ ఏసీ సాయిరాం.



మొగల్తూరు **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** లీగల్ మెట్రాలజీ శాఖ రాష్ట్రవ్యాప్త తనిఖీల్లో భాగంగా జిల్లాలోని పలు పెట్రోల్ బంకుల్లో ఏక కాలంలో లీగల్ మెట్రాలజీ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమీషనర్ బోణం సాయిరాం ఆద్వర్యంలో 7 బృందాలు ఉమ్మడి పశ్చిమ జిల్లాలోలని ఆచంట, నరసాపురం, పాలకొల్లు, మొగల్తూరు పెట్రోల్ బంకులు తనిఖీలు నిర్వహించి ఒక కేసు నమోదు చేసినట్టు సాయిరాం తెలిపారు. ఈ తనిఖీల్లో తాడేపల్లిగూడెం ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, అమలాపురం ఇన్స్పెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఆదివాసీ గౌరవ దినోత్సవం




ఎటపాక **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** ఎటపాక : భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ముందస్తు ఉత్సవం గురువారం,చింతూరు డివిజన్, చింతూరు మండలం,పేగ పంచాయితీ, సూరకుంట గ్రామంలో పేగ యూత్ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల నేత్రుత్వంలో, సోడె శ్రీను అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా, చింతూరు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి,అపూర్వ భరత్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఏ, పి ఓ, అపూర్వ భరత్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి,జాతీయ ఆదివాసీ గౌరవ దినోత్సవం ముందస్తు కార్యక్రమం ఇంత మారుమూల గ్రామంలో నిర్వహించడం అందులో మమ్మల్ని భాగస్వాములు చేయడం సంతోషం,ఇది ఒక మంచి అనుభూతి ఇలానే అభివృద్ధి పథంలో నడవడానికి గ్రామాలు, గ్రామాల యువత,పెద్దలు ఐక్యంగా ముందుండి నడిపించాలని,అందుకు అధికారులుగా మా సహకారం తప్పక ఉంటుంది తెలియజేశారు. చింతూరు పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున సి ఐ, తెల్లం దుర్గా ప్రసాద్ పేగ గ్రామ యూత్ కి వాలీబా కిట్ అందజేశారు. సూరకుంట యూత్ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల నేత్రుత్వంలో, సోడె శ్రీను అధ్యక్షతన జరిగింది స్టేట్ ఎస్ టి కమిషన్ మెంబెర్ చిచ్చుడి మురళి, ఎంపిపి, సవలం అమల, టీడీపీ ఎస్టి సెల్ సెక్రటరీ సోడె మధు, జనసేన మండల అధ్యక్షులు,మడివి రాజు హాజరయ్యారు. అతిధులుగా చింతూరు, సి ఐ, తెల్లం దుర్గాప్రసాద్, ఎస్ ఐ, పి. రమేష్ హాజరైయ్యారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ సమన్వయకర్త మడివి నెహ్రూ,ప్రచార కార్యదర్శి సోడె మురళి, సీనియర్ నాయకులు, ముర్రం వీరభద్రం,ఆత్రం నవీన్,ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు తిమ్మ సాయి,తోడం దేశయ్య,ఎంపీటీసీ ఎడమ అర్జున్,ఏ వి ఎస్ పి, జిల్లా అధ్యక్షులు కుంజా శ్రీను,పేగ సర్పంచి,పాయం చంద్రయ్య, మాజీ సర్పంచి సోడె ధర్మమ్మ, పీసం పొద్దయ్య ,లిడ్స్ డైరెక్టర్, యేసు రత్నం, ఆదివాసీ అక్యూపంచర్ డాక్టర్ రవ్వ శాంతి, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఆచార్య ఎన్ జి రంగా జయంతి



నార్పల**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** సిద్ధరాచర్ల పంచాయతీలోని గొల్లపల్లి ఆర్డిటి పాఠశాల ఆవరణంలో సర్పంచ్ సాకే. రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆచార్య ఎన్ జి రంగా 124వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్జీరంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లీశ్వరి, హార్టికల్చర్ సైంటిస్ట్ త్రికాల మాధవి, హోమ్ సైన్స్ సైంటిస్ట్ సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆచార్య ఎన్జీరంగా దేశానికి అందించిన వివిధ సేవలను ఈ సందర్భంగా స్మరించారు. సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ.. గోగినేని రంగనాయకులు ఆచార్య ఎన్జీ రంగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. జాతీయవాదిగా, భారత రైతు ఉద్యమ నేతగా, స్వాతంత్ర పోరాట యోధునిగా దేశానికి సేవలందించారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో రైతులకు కలుపుతీత కిట్లను పంపిణీ చేశారు, అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంకర్ యాదవ్, హార్టికల్చర్ అసిస్టెంట్ కుపేంద్ర, కెవికె సహాయకులు సందీప్, నాగప్ప, హనుమంతు, కల్పన, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధన



మొగల్తూరు, నవంబరు7. జనం రిపోర్టర్: ఆర్యవైశ్య ల కార్తీక వన సమారాధన పేరుపాలెంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆగ్రామ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసాపురం మండలం, పట్టణం, మొగలూ రు మండలంలోని పలు గ్రామాలనుండి ఆర్యవైశ్య సోదరులు తరలివెళ్ళారు. ఉసిరి చెట్టుకింద సత్యనారాయణస్వామిని నిలబెట్టి వ్రతం నిర్వహించి విందు ఏర్పాటు చేశారు.

### నవంబర్ 30 లోగా సీఎంఆర్
## రైస్ డెలివరీకి పక్కా పర్యవేక్షణ....

అదనపు కలెక్టర్ డి.వేణు...



రామగుండం**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని, నవంబర్ 30లోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దారులు, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ డెలివరీ పక్కగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రేషన్ షాపులను రెగ్యులర్గా తనిఖీలు నిర్వహిస్తూ, రేషన్ స్టాక్ వివరాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ పరిక్షలుపై అవగాహనా ర్యాలీ




మొగల్తూరు**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** అందరికీ క్యాన్సర్ పరిక్షలుపై గురువారం మొగల్తూరు ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైద్యాధికారి దినేష్ మాట్లాడుతూ స్క్రీనింగ్తో క్యాన్సర్ నివారణ సాధ్యమవుతుందన్నారు. 18 సంవత్సరాలు దాటిని ప్రతీ పౌరుడుకి ఇంటి వద్దనే ఉచితం గా పరిక్షలు నిర్వహిస్తామన్నారు. ముందస్తు పరిక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ కలు గుతుందని ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పని భారం తగ్గించండి



నార్పల**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** తమకు అదనపు బాధ్యతల నుండి విముక్తి కలిగించాలని గ్రామ సచివాలయాల ఏఎన్ఎం లో ఎంపీడీవో గంగావతికి గురువారం వినతిపత్రం అందించారు. ప్రజలకు ఆరోగ్య సేవలకు మాత్రం తమకు పరిమితం చేయాలని కోరారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి తమకు దూరంగా ఉంచాలని ఈ సందర్భంగా విన్నవించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు మంజుల, అరుణ, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, తులసమ్మ, ఫరీదా బేగం, రమాదేవి, చంద్రకళ, మహేశ్వరి, లలితమ్మ, అంజలి, నారాయణమ్మ, వనిత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ అంగన్వాడీల ధర్నా

వెనక్కి పోయిన బడ్జెట్. వారం రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం అంగన్వాడీలు



రాజవొమ్మంగి,నవంబర్ 7 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణం చెల్లించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె వెంకటలక్ష్మి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చిన్ని కుమారి తదితరులు మాట్లాడుతూ. మండలంలోని రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 101 అంగన్వాడి కేంద్రాలు ఉండగా వాటిలో 84మంది మెయిన్ వర్కర్లు,17మంది మినీ వర్కర్లు,84మంది హెల్పర్లు సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.వీరందరికీ గత 8 నెలలుగా కూరగాయలు,గ్యాస్,రవాణా ఇతర బిల్లులు సుమారు రూ ఆరు లక్షలు వరకు రావాల్సి ఉందని,పీఎంఎస్ బివై,పీఎం జేజే బివై,వంటి బిల్లులు వేస్తామని బ్యాంక్ స్టేట్మెంట్లు కూడా తీసుకురమ్మని చెప్పారని అయినా ఎటువంటి బిల్లులు నేటికీ పడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న అంగన్వాడీలు బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి అలాగే సెంటర్లను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని ఈ నేపథ్యంలో తక్షణం అధికారులు స్పందించి బిల్లులు వచ్చేలా చర్యలు చేపట్టాలని లేకపోతే ఆందోళన తీవ్రవంతం చేస్తామని హెచ్చరించారు.తమ బిల్లులు ఎందుకు చేయలేదని అంగన్వాడీలు గురువారం అధికారులను నిలదీసిన నేపథ్యంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకోవడం సరికాదన్నారు అంగన్వాడీలకు సంబంధించిన బిల్లుల బడ్జెట్ సుమారు రూ 5.42 లక్షలు బడ్జెట్ వెనక్కి పోయిందని ఇది కేవలం స్థానిక ఐసిడిఎస్ అధికారుల నిర్లక్ష్యమని, వారం రోజుల్లో తమ బిల్లులు తమ ఖాతాలో జమ చేయకపోతే ఉద్యమం తీవ్రవంతం చేస్తామని హెచ్చరించారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ దేవామణి కి అందజేశారు.వారం రోజులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు రమణి, సుందరమ్మ,పొన్నాలు, సత్యవతి,రత్నకుమారి పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను ప్రభుత్వమే నిర్వహించాలి



రాజవొమ్మంగి, నవంబర్ 7 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో గురువారం104 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 ఉద్యోగుల మూడు నెలల జీతాలు బకాయిలు వెంటనే చెల్లించాలని 104 వైద్య సేవలను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని వారికి రావాల్సిన ఆర్థిక పరమైన అంశాలన్నీ ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ 104 ఉద్యోగులుగా రాష్ట్రమంతా తహసీల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఉప కార్యదర్శి ఎం శ్రీనివాస్ తెలిపారు అందులో భాగంగా గురువారం రాజవొమ్మంగి మండల తహశీల్దార్ అల్లు సత్యనారాయణ కి వినతి పత్రాన్ని 104 యూనియన్ జిల్లా ఉప కార్యదర్శి ఎం శ్రీనివాస్,డ్రైవర్ కనకరాజు ఇవ్వటం జరిగింది అలాగే మా సమస్యను రంపచోడవరం పిఓ దృష్టికి తీసుకువెళ్లాలని వారు ఆయన్ని కోరారు

## చనిపోయిన హెూం గార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత....

–రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్...





రామగుండం/నవంబర్ 07(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ, ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూం గార్డ్స్ బి.శ్యామ్ కుమార్ -921, బి.వెంకటేశం -116,





కె.నగేష్ -207, ఎం.ఏ ఫెరోజ్ ఖాన్ -667 లకు తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున మంజూరైన చెక్ లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ చేతుల మీదుగా వారి కార్యాలయంలో హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, హెూంగార్డ్స్ ఆర్ ఐ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు పట్ల న్యాయవాదుల హర్షం




అమరచింత (మక్తల్) వనపర్తి జిల్లా **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతన కోర్టు మంజూరు తో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి న్యాయవాదులు పసుల నీరజ్ ,దత్తాత్రేయ, సూర్య ప్రకాష్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మక్తల్ నియోజవర్గ కేంద్రంలో కోర్టు మంజూరు కావడంతో పాటు కోర్టుకు నూతన భవనం ఏర్పాటు కొరకు నిధుల మంజూరు విషయంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి కృషికి కృతజ్ఞతగా నేడు కార్యనిర్వహక కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని లాయర్లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియాశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, కోర్టు మంజూరు విషయంలో మన కృషి ఎంతైతే ఉందో మనతో పాటు సచివాలయంలో తిరుపతయ్య అదేవిధంగా మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కృషి కూడా అంతే ఉందని తెలిపారు. ఈ సంధర్భంగా వారికి మనమందరం కృతజ్ఞతలు తెలపాలన్నారు. నేడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి మండల కేంద్రంలో కేక్ లు కట్ చేసుకొని సంబరాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు ఉన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :పూదూర్ **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** గురువారం పూదూరు మండలం చెంచుపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. చెంచుపల్లిలోని భూముల సమస్యలను క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాసు పుస్తకాల సమస్యలు, ఇతర ఎలాంటి భూమి సమస్యలు ఉన్న రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకుపోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. గ్రామంలో విద్యుత్తు తీగలు పూర్తిగా కిందికి వేలాడుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన కలెక్టర్ విద్యుత్తు తీగలను సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్, మామ్ పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆల్ఫాబెట్స్, నంబరింగ్ గురించి పిల్లలను అడిగి కలెక్టర్ చదివించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఆకస్మిక తనిఖీలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, తహసిల్దార్ భరత్, ఎంపీడీవో పాండు, అంగన్వాడీ టీచర్ విజయ కుమారి లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీ ప్రగతి విద్యార్థిని ప్రతిభ




రామడుగు**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** రామడుగు మండల కేంద్రంలోని గోపాల్ రావుపేట్ గ్రామంలోని శ్రీ ప్రగతి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వేముండ్ల హాసిని హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ లో జరిగిన 38వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ జట్టులో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు,జనరల్ సెక్రెటరీ బాసర వేణి లక్ష్మణ్ శ్రీ ప్రగతి పాఠశాల చైర్మన్ అన్నదానం రాధాకృష్ణ ప్రిన్సిపాల్ డైరెక్టర్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వేముండ్ల హాసినిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి ...

దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల జాబితా అందించాలి...

కోకో కోల సంస్థ పరిశ్రమ స్థాపనకు అనువైన స్థలం పరిశీలన....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ...



రామగుండం **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని ఆరెంద, అడవి సోమనిపల్లి గ్రామాలలో పర్యటించారు. ఆరెంద గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే తీరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 192 లో కోకో కోలా కంపెనీ స్థాపనకు గుర్తించిన 80 ఎకరాల స్థలాన్ని కోకో కోలా కంపెనీ ప్రతినిధులు, టి.జి.ఐ.ఐ.సి వైస్ చైర్మన్ %ఽ% ఎండి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆరెంద గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యుమరేటర్ లకు వాస్తవిక వివరాలతో కూడిన సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వెంకటాపురం గ్రామం నుంచి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కలెక్టర్, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల జాబితా అందించాలని, సదరు విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో కోకో కోలా అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య, టి.జి.ఐ.ఐ.సి చీఫ్ ఇంజనీర్ వినోద్ కుమార్, టి.జి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ పద్మజ, డిప్యూటీ జోనల్ మేనేజర్ మహేశ్వర్ , హెడ్మాస్టర్ శ్రీలత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ధృవీకరణ పత్రాల జారీలో పొరపాట్లు జరగకుండా చూడాలి

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన ఎస్సీ సామాజిక వర్గ సభ్యులు



**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమంలో భాగంగా అధికారులు ద్రోపత్రాలు జారీ చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని ఎస్సీ సామాజిక వర్గ సభ్యులు కే విజయ్, సూరి గురువారం ఎంపీడీవో శ్రీనివాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీసీ గ్రూపులో కొనసాగుతున్న కురుమ కులానికి చెందిన వ్యక్తులు మాదాసి కురువలుగా అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఎస్సీ సర్టిఫికెట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారులు సర్వే చేసే సమయంలో పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని కోరారు అనంతరం ఎంపీడీవో శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ కవి రాజు దినేష్ పవను శ్రీనివాసులు అజయ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం



ఎటపాక **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామ పంచాయతీ గొందిరాజుపేట (కారం వారి గుంపు) లో గురువారం మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కారం రవి ఇల్లు పూర్తిగా కాలిపోయింది.దీంతో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోయింది.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ప్రాణాపాయం తప్పింది.ఇంట్లో ఉన్న ఫర్నిచర్,విద్యార్థుల సర్టిఫికెట్స్, బ్యాంకు పాస్ బుక్స్,పట్టా పాస్ పుస్తకాలు, ఫ్రిజ్, కూలర్, బంగారం,నగదు సుమారు రెండు లక్షలు దాకా ఆస్తి నష్టం వాటిల్లిందని నిలువ నీడ కూడా లేకుండా పోయిందని కన్నీరుమున్నీరవుతూ అగ్ని బాధితుడు రవి తెలిపాడు.

## నంబి గురుస్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలి....!

నంబిగురుస్వామికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ సామ పద్మవెంకట్ రెడ్డి...!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** నంబి గురుస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని మాజీ సర్పంచ్ సామ పద్మవెంకట్ రెడ్డి అన్నారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామం శివారులో ఉన్న నమ్మినవారికి కొంగుబంగారంగా నిలుస్తున్న నంబి గురుస్వామికి మాజీ సర్పంచ్ సామ పద్మవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా భక్తులతో కలిసి ఉమ్మెంతల పీఠాధిపతి వెంకట దాస చార్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భజన మండలి సభ్యులు నంబి గురుస్వామి నామస్మరణతో రాకంచెర్ల కీర్తనలు వినిపించారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్



పద్మవెంకటరెడ్డి ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,కిసాన్ సేల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యంతో చెరుకు రైతు సంఘం నాయకుల చర్చలు

పది డిమాండ్లలో 9 డిమాండ్లకు యాజమాన్యం ఓకే

కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న వెల్లడి



అమరచింత (రామకృష్ణాపురం) వనపర్తి జిల్లా **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** చెరుకు రైతుల డిమాండ్లను ఫ్యాక్టరీ యాజమాన్యం కొన్నిటిని ఒప్పుకున్నట్లు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాజన్న తెలిపారు. గురువారం కొత్తకోట మండలం రామకృష్ణాపురం ఫ్యాక్టరీ వద్ద యాజమాన్యంతో చెరుకు రైతు సంఘం నాయకులతో కలిసి చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. మద్దతు ధర, మినహా 9 డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించేందుకు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య నల్లారెడ్డి రామకృష్ణ రంగారెడ్డి వెంకటేష్ వీరన్న శేఖర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు జిహెచ్ఎంసి అధికారులకు సహకరించిన కార్పొరేటర్



పటాన్చెరునియోజకవర్గం**/నవంబర్ 07(జనం రిపోర్టర్):** నిన్న బుధవారం ప్రారంభమైన సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం అయినా సందర్భంగా ఈరోజు రామచంద్రపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ నివాసానికి జిహెచ్ఎంసి అధికారులు సర్వే చెయ్యడానికి వచ్చిన సందర్భంగా స్టికర్ అతికించి,అధికారులకు కావలసిన వివరాలను తెలియచేసి అధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, సమగ్ర ఇంటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరిన కార్పొరేటర్ .అలాగే సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు.సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు,లేదా కమిషనర్ సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.

## ఆరవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు




వేటపాలెం **/నవంబర్ 07(జనం రిపోర్టర్):** మండలంలోని పందిల్ల పల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు నాయకులు ప్రజలు దీక్షలో పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలన ఎలా ఉన్నదో ఇటు అధికారులు అటు రాజకీయ నాయకులు చేస్తున్న వైఖరి ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనం పడుతుందని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు కల్పించాల్సిన కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. రెండు రోజుల్లో కలెక్టర్ దగ్గర నుండి ప్రభుత్వం దగ్గర నుండి స్పష్టత రాకపోతే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని తెలియజేసారు. కార్యక్రమంలో చెరుకూరి రాంబాబు తో పాటు రొండా శ్రీనివాసరెడ్డి, చెరుకూరి సాయి ప్రకాష్ నాయుడు, ఎడవల్లి కోటేశ్వరరావు, పోలకం వాసుదేవరావు బొజ్జ చెంచయ్య, నరహరి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భోజనం రుచికరమే

# భోజనం వండేవారి ఆర్థిక పరిస్థితి మహాదుర్లభం

అప్పులు చేసి పిల్లల ఆకలి తీరుస్తున్నారు కాని అన్నం వండే వారి ఆకలితీర్చే వారే లేరు

కూటమి ప్రభుత్వంలో జూన్ నుండి నేటికీ అందని మధ్యాహ్నం భోజనం నెల వారి బిల్లులు

గత వైసీపీ ప్రభుత్వంలో పాత బిల్లులు రావాల్సిఉంది

డబల్ కు డబల్ రేట్లు పెరిగిన కూరగాయలు మరియు పప్పు దినుసులు

11జరిగే బడ్జెట్ సమావేశాలలో నిధులు విడుదల చెయ్యాలని వేడుకోలు

భోజనం బిల్లులు చెల్లించకుండా తఖీలు ఏంటి



(కనిగిరి నవంబర్ 7/ జనంరిపోర్టర్ ): గత వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్నం భోజనం "మెనూ ""ను కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సమూల మార్పులు చేపట్టింది. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించేందుకు కొత్త "మెను "ను రూపొందించి మంచి భోజనం అందిస్తున్నారు. అందులో ఎలాంటి అపోహలు అవసరం లేదు. ఉదయం, మధ్యాహ్నం పౌష్టికర ఆహారం అందిస్తున్నారు. కాని ఆ రుచికరమైన భోజనం వండే వంటమనుషుల ఆర్థికపరిస్థితి మహా దుర్లభంగా ఉంది. రోజు వారి పనులల్లో రెక్కడితే డొక్కాడని రోజు వారి వంట నిర్వాహకులు పస్తులు గడపాల్సిన అవసరం నేడు ఏర్పడింది. రోజు వారి కూరగాయలు కొనాలంటే వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. పప్పు దినుసులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 50 మంది స్కూల్ పిల్లలకు నెలవారీ భోజనం అందించాలంటే నిర్వహకుల నెల వారి జీతం కాకుండా కూరగాయలు, పప్పు దీనిసుల ఖర్చే సుమారు 20 వేల రూపాయలు అవుతుంది. ఈ ఆర్థిక భారాన్ని మోయలేక కొంత మంది మధ్యాహ్నం భోజన నిర్వకులు మానుకోగా,గత కొన్ని సంవత్సరాలనుండి పనిచేస్తున్నాము కాబట్టి డబ్బులు వస్తాయిలే అనే ధీమాలో ఇప్పటికి కొందరు పనిచేస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం మసి పూచి మారేడు కాయ చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మధ్యాహ్నం

భోజనం నిర్వహకులకు జీతాలు పెంచుతామని వారి ఆర్థిక అభివృద్ధికి ఇబ్బంది కలిగించమని ప్రగ్ధబాలు పలికారు. తీరా అందలం ఎక్కినా తరువాత వారి ఆర్థిక సాధకలు మరిచిపోయి రుచికరమైన భోజనం అందించాలని ఉదారగొట్టే ప్రసంఘాలు మానుకొని నెల నెల రోజు వారి మెను ప్రకారం బిల్లులు వారి ఆర్థికస్థితి మెరుగు పడనుంది. గత వైసీపీ ప్రభుత్వంలో దాదాపు ఐదు నెలల జీతాలతోపాటు కూరగాయలు, పప్పుదినుసుల బిల్లులు రావాలసి ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్న నేటికీ రూపాయి ఇవ్వలేదు. రూపాయి నిధులు మంజూరు చెయ్యకుండా రుచికరమైన భోజనం ఎలా అందించలో ప్రభుత్వం అలోచించుకోవాలి . ఇప్పటికైన కూటమి ప్రభుత్వం పునః పరిశీలన చేసుకొని ఈ నెలలో జరిగే బడ్జెట్ సమావేశలలో మధ్యాహ్నం భోజనానికి తగిన నిధులు కేటాహించాలని భోజన నిర్వాహకులు కోరుతున్నారు

## నందలూరు ఉరుసు మహోత్సవము కు ఆహ్వానం

### జనసేన నాయకుడు యల్లటూరు శ్రీనివాసరాజు కు ఆహ్వానం

### 10 తేదీన గంధం..11 వ తేదీన ఉరుసు



నందలూరు, నవంబర్ 07, జనం రిపోర్టర్ : మండల పరిధిలోని నందలూరు గ్రామపంచాయతీ లో అత్యంత వైభవంగా కులమతాలకు అతీతంగా నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ మక్దూం బాబా ఊరుసు మహోత్సవంలో పాల్గొనలని నందలూరు చిన్న పీఠాధిపతి సయ్యద్ హైదర్ హుసేని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు కు ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం నాడు రాజంపేట లోని జనసేన పార్టీ కార్యాలయంలో యల్లటూరు శ్రీనివాసు రాజు ను కలసి నందలూరు మండలంలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ మగ్దూం బాబా ఉరుసు మహోత్సవం ఈనెల 10 తేదీ గంధము. 11వ తేదీ ఉరుసు నిర్వహించడం జరుగుతుందని నందలూరు చిన్న పీఠాధిపతి సయ్యద్ హైదర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నందలూరు మాజీ జెడ్పిటిసి శివరామరాజు, నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, టిడిపి నాయకులు షేక్. మౌల పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు

## వర్శకొండ విద్యార్థులు ఎంపిక



ఇబ్రహీంపట్నం /నవంబర్ 7(జనం రిపోర్టర్): కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 5న జరిగిన జోనల్ లెవెల్ 14 సంవత్సరాల బాలబాలికల సెలక్షన్స్ ట్రాయల్స్ లో ఎన్ సాయి కుమార్, ఏం శైలజ, ఆర్ నేహా, 8వ తరగతి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్ తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 8 నుండి 10 వరకు హుస్నాబాద్ మండలం సిద్దిపేట జిల్లాలో జరుగునని, విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లలకు మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యం, మరియు నాయకత్వ లక్షణాలు పెంచుకోవచ్చని సూచించారు. పాఠశాల పిడి జె.అశోక్ ని ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల నుండి ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీ పొనకంటి వెంకట్, మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కరాం, మాజీ ఉపసర్పంచ్ మంగిలి పల్లి లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆవుల లావణ్య, కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

## నార్త్ రూరల్ సీఐగా బుక్కా శ్రీనివాస్..




/నవంబర్ 7(జనం రిపోర్టర్): నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐగా బుక్కా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సతీష్ కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీఐని పలువురు అభినందించారు. అనంతరం ఆయన ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

## జిల్లాకు విచ్చేసిన నూతన డిఇఓ అశోక్ కి

## ఏఐటియుసి ఆధ్వర్యంలో స్వాగతం పలికిన నాయకులు



/నవంబర్ 7(జనం రిపోర్టర్): ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై .ఓమయ్య, ప్రధాన కార్యదర్శి టి .చక్రపాణిల ఆధ్వర్యంలో నూతనంగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన డీఈవో అశోక్ గారికి పుష్ప గుచ్ఛాన్ని అందించు సాధనంగా ఆహ్వానం తెలపడం జరిగిందిలి. లిఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది ప్రధానంగా ప్రభుత్వం ఈ మధ్యకాలంలో వంటపాత్రులకై విడుదల చేసిన బిల్లును విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూళ్లకు కేటాయింపులు జరపాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని, కొత్త మెనూ చార్జీలు వచ్చేంతవరకు కార్మికులపై మెనూ ప్రకారం భోజనం చెల్లించడానికి ఒత్తిడి చేయొద్దని చర్చించడం జరిగింది. పై సమస్యలపై డీఈవో అశోక్, సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధర్మ యుద్ధం



హసన్ పర్తి మండలం /నవంబర్ 7(జనం రిపోర్టర్): ఎస్సీ రిజర్వేషన్ అమలు అయ్యేదాకా ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి డిసెంబర్ 21నమాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి. మంద రాజు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల రవీందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంద రాజు మాదిగ ఎం ఎస్ పి (మహాజన సోషలిస్ట్ పార్టీ) హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ జన్ను దినేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు నాలుగు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుంది.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం ఆపేది లేదని ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం. రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా.20 లక్షల మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ వేయడం జరిగింది. ఎంఆర్పిఎస్ ఎల్కతుర్తి మండల కన్వీనర్గా అంబాల సంపత్ మాదిగ. కో కన్వీనర్లుగా మేకల రవీందర్ మాదిగ ఎల్తూరి సురేష్ మాదిగ , మేకల దేవయ్య మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎల్కతుర్తి మండల కన్వీనర్ గా మారుపాక రవీందర్ ను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ...ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , తదితరులు పాల్గొన్నారు

## ఎల్కతుర్తి మండల విలేకరులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



హసన్ పర్తి మండలం /నవంబర్ 07(జనం రిపోర్టర్): విలేకరులకు నివేశన ఇంటి స్థలాలు పట్టా మంజూరు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కొరకు. హనుమకొండ జిల్లా అడిషనల్ జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి కి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరప్ వెంకటేష్ , హుస్నాబాద్ జన సముద్రం పత్రిక అసెంబ్లీ కాన్స్టెన్సీ ఇంచార్జ్ ఎర్రోళ్ల సతీష్, కుమార్ ,మండల యువజన నాయకులు అంబాల రాజకుమార్ వినతిపత్రం ఇచ్చినారు.సమాజంలో సేవ స్వచ్ఛంద కార్యక్రమంలో ముందు భాగంలో ఉండేవారు పత్రికా రిపోర్టర్లు సొసైటీలో అవినీతి అక్రమాలను లంచాల అధికారులను భూ కబ్జా ప్రతిదీ కలం ద్వారా పత్రికలలో నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసే పత్రికా రిపోర్టర్లు కరోనాకాలంలో చాలామంది మరణించినారు. వారి గురించి కేంద్ర ప్రభుత్వం బిజెపి మోడీ, తెలంగాణ గతకేసీఆర్ ప్రభుత్వంపట్టించు కోలేదు.హుస్నాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ అధికారులకు, రిపోర్టర్లకు ఇంటి స్థలాలను కేటాయించే విధంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా పత్రిక విలేకరులకు ,మీడియా రిపోర్టర్లకు ఇంటి స్థలాలు కేటాయించే విధంగా నావంతు కృషి చేస్తామని పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప వెంకటేష్ తెలిపారు.

### పదవ తరగతి విద్యార్థులకు

## గణిత శాస్త్రం బోధించిన డీఈవో



నిజాంబాద్ జిల్లా/నవంబర్ 07(జనం రిపోర్టర్): గురువారం నిజామాబాదు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సార్ గారు జి జి హెచ్ ఎస్ ఎస్ కసాబ్ గల్లి పాఠశాలక ను సందర్శించడమైనది, ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులకి గణితం సబ్జెక్టు బోధించారు స్కూల్లో ఉన్న పరిస్థితులను డిఇఓ అశోక్ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. పాఠశాలలో ఎలాంటి పరిస్థితులు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు

## అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం....




నిజామాబాద్ /నవంబర్ 07(జనం రిపోర్టర్): వనమాల కృష్ణ, జిల్లా కార్యదర్శి, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ భూమి కోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం, సామ్యవాద స్థాపన లక్ష్యంతో పోరాడి అసువులు బాసిన అమర వీరుల సంస్మరణ సభ సిపిల్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో జరిగింది. ఈ సభకు పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న అధ్యక్షత వహించారు. ముందుగా అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు ఉద్యమం త్యాగాలతో పునీతమైందన్నారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, గోదావరి లోయ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతోమంది పోరాట యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ముఖ్యంగా ప్రజాపంథా కోసం జీవితాలను త్యాగంచేసి పోరాడిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, దొరన్న, లింగన్న, ఎల్లన్న, సావలం సాయిలన్న, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వేములపల్లి కిరణ్ కుమార్ లాంటి వారు ఎందరో అమరులయ్యారన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజలను వర్గ పోరాటాలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన దేశం పెట్టుబడిదారీ దేశంగా మారిందన్నారు. ప్రజా ఉద్యమాల మీద, ప్రజాస్వామిక హక్కుల మీద రాజ్యం దాడి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా



నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు రూపం తీసుకున్నదన్నారు. మతాన్ని రెచ్చగొట్టి ఉన్మాదాన్ని చిమ్ముతున్నదన్నారు. మోడీ ప్రభుత్వ నియంతృత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి, పోరాటాల వైపు పయనింప చేయాలన్నారు. అదే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంఎల్, మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సాయన్న, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, సిఎల్సి జిల్లా కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గణేష్ వివిధ ప్రజాసంఘాల నాయకులు నారాయణ, లలిత, లక్ష్మీ, సాయిబాబా, సుమలత, అమూల్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం స్థానిక సంస్థల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన అప్పలనాయుడు

**అమరావతి,:** విజయనగరం స్థానిక సంస్థల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడిని వైఎస్ జగన్ ప్రకటించారు. విజయనగరం జిల్లా నేతల సమావేశంలో వైఎస్ జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నేతల అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ సీనియర్ నేత చిన అప్పలనాయుడు 4 సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. అప్పల నాయుడు బొబ్బిలి నుంచి 4సార్లు గెలిచారు. 2019లో ప్రొటెం స్పీకర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ నెల 28న విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటుకు ఎన్నికలు జరగనున్నాయి. అంటే గట్టిగా ఇరవై రోజులు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలోనే వైసీపీ సీనియర్ నాయకుడిని బరిలో నిలిపింది. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడును నిర్ణయించామని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. పార్టీ నాయకుల అభిప్రాయాలను తీసుకుని నిర్ణయించామన్నారు. పార్టీ నాయకులు వ్యక్తం చేసిన ఏకాభిప్రాయం మేరకు అప్పలనాయుడు పేరు ప్రకటించామని వెల్లడించారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్‌నేత బొత్సకు అవకాశం కల్పించామన్నారు. ఈసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన అప్పలనాయుడును పార్టీ నేతలంతా బలపరిచినందున ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అనుభవం, సామాజిక వర్గం రీత్యా అప్పలనాయుడు పేరు ప్రకటించామన్నారు. అప్పలనాయుడు అనుభవజ్ఞుడు, సీనియర్ అయినందున అందరి గౌరవాన్ని పొందుతారన్నారు. సమిష్టి కృషితో విశాఖపట్నం ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచామని వెల్లడించారు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని కూడా అదే స్ఫూర్తితో గెలుచుకోవాలన్నారు. విజయనగరం జిల్లాల్లో స్థానిక సంస్థలకు చెందిన మొత్తం ప్రతినిధుల సంఖ్య 753 అని.. ఇందులో 592 మంది వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రతినిధులుగా గెలుపొందిన వారు ఉన్నారన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వైసీపీకి హెల్ప్ అవుతున్నాయా

**అమరావతి,:** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవలి కాలంలో చేసిన వ్యాఖ్యలు వైసీపీకి హెల్ప్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో అధికారుల తీరును తప్పుబట్టారు పవన్ కళ్యాణ్. ఏకంగా హోమ్ మినిస్టర్ పదవిని తీసుకుంటానంటూ సంచలన ప్రకటన చేశారు. ఇక ఇటీవల ఓ ప్రభుత్వ స్కూల్ ను సందర్శించిన ఆయన ప్రైవేట్ స్కూల్ కంటే బాగున్నాయంటూ మెచ్చుకున్నారు. ఈ వీడియోలను వైసీపీ సోషల్ మీడియా బలంగా ఉపయోగిస్తూ ఉంది. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చూస్తుంటే తాము ప్రతిపక్షంలో ఉండి చెబుతోంది నిజమేనని వైసీపీ నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో అరాచకాలు పెరగడంతోనే పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని వైసీపీ తన వాయిస్ ను వినిపిస్తూ ఉంది. ఇక గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద స్కూల్స్ అభివృద్ధి బాగా జరిగిందని, అది చూసే పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారంటూ వైసీపీ విభాగం ఈ వీడియోలను వైరల్ చేస్తూ వస్తోంది. 2017లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అధినేతగా పాఠశాలలను సందర్శించిన ఫోటోలను, ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలలో చేసిన పర్యటనల సమయంలో ఉన్న స్కూల్స్ ఫోటోలను కూడా తెగ వైరల్ చేస్తూ ఉన్నారు. ఏది ఏమైనా ఈ రెండు సంఘటనలు వైసీపీకి బాగా హెల్ప్ అయ్యాయి.

## జగన్‌కు ఏపీ హైకోర్టు షాక్

**అమరావతి,:** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. పార్టీ ఫిరాయించిన శాసన మండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై పడిన అనర్హత వేటును ఏపీ హైకోర్టు కొట్టివేసింది. అది చట్ట విరుద్ధమైనదంటూ తేల్చింది. వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై గతంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రఘురాజు భార్య తెలుగుదేశం పార్టీలో చేరడం, ఆయన ఆ పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్న నేపథ్యంలో- ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మండలి ఛైర్మన్ ఈ చర్య తీసుకున్నారు. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు రఘురాజు. ఎలాంటి వివరణ కోరకుండా, షోకాజ్ నోటీస్ జారీ చేయకుండా శాసన మండలి ఛైర్మన్ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని పిటీషన్‌లో పొందుపరిచారు. తాను ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించలేదని అన్నారు. ఒక పార్టీ నుంచి చట్టసభకు ఎన్నికైన సభ్యుడు మరో పార్టీలో చేరితేనే ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తిస్తుంది. ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా పార్టీ ఫిరాయించితే ఇది వర్తింపు కాదు. ఈ నిబంధన కింద రఘురాజుపై వేసిన వేటును ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఫలితంగా- మండలి సభ్యుడిగా పూర్తి కాలం పాటు అంటే 2027 నవంబర్ వరకూ కొనసాగడానికి వీలు కల్పించినట్టయింది. ఈ నేపథ్యంలో విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం ఈసీ ఇదివరకే విడుదల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను వైఎస్ఆర్సీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంభంగి చిన అప్పల్నాయుడిని ఎంపిక చేసింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన కొన్ని గంటల్లోనే ఏపీ హైకోర్టు తీర్పు వెలువడటం చర్చనీయాంశమైంది. ఇందుకూరి రఘురాజు పూర్తి కాలం పాటు కొనసాగానికి ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో- ఇక విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉండకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ఈ ఉప ఎన్నిక నోటిఫికేషన్‌ను ఈసీ రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు.

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు..




హైదరాబాద్ : నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ సమావేశం పూర్తయిన తర్వాత.. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. పీఎం విద్యాలక్ష్మి పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం 22 లక్షలమంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. దేశంలో 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా రూ.7.50 లక్షల వరకూ రుణం లభించనుంది. ఈ రుణంలో 75 శాతం రుణం వరకూ కేంద్రప్రభుత్వం బ్యాంకులకు గ్యారంటీ ఇవ్వనుంది. రూ.8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది. అలాగే రూ.10 లక్షల వరకూ ఉన్న రుణాలపై 3 శాతం వడ్డీ రాయితీ లభించనుంది. యువత నాణ్యమైన విద్య అభ్యసించేందుకు పీఎం విద్యాలక్ష్మి పథకం తోడ్పడుతుంది. అలాగే.. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు రూ.10,700 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ కేటాయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఎఫ్ సీఐ ఆపరేషన్ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కేంద్రం భారీగా నిధులు కేటాయించింది. 2004-14 సంవత్సరాలతో పోల్చితే.. 2014-2024 సంవత్సరాల మధ్య రైతులకు 4 రెట్లు అధికంగా ఆహార సబ్సిడీ అందిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## సెలెక్టర్లకు సవాలు విసిరిన శ్రేయస్ అయ్యర్..

# వరుసగా రెండు సెంచరీలు



రంజీ ట్రోఫీ 2024 సీజన్‌లో ముంబై ఆటగాడు, టీమిండియా ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో సెంచరీలు చేశాడు. ఈ సీజన్‌లో తొలుత మహారాష్ట్రపై శతక్కొట్టిన శ్రేయస్.. తాజాగా ఒడిషాపై సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. ఒడిషాపై శ్రేయస్ 101 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. ఇందులో 14 బౌండరీలు, 2 సిక్సర్లు ఉన్నాయి. ఓవరాల్ శ్రేయస్‌కు ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో ఇది 15వ సెంచరీ. శ్రేయస్ అటాకింగ్ సెంచరీతో సత్తా చాటడంతో ఒడిషాతో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై పటిష్ట స్థితికి చేరింది. 72 ఓవర్ల అనంతరం ముంబై 3 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. శ్రేయస్‌కు జతగా సిద్దేశ్ లాడ్ (91) క్రీజ్‌లో ఉన్నాడు. అంతకుముందు ఓపెనర్ అంగ్‌క్రిష్ రఘువంశీ తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. రఘువంశీ 124 బంతుల్లో 92 పరుగులు చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ ఆయుశ్ మాత్రే 18 పరుగులకు వెనుదిరగగా.. కెప్టెన్ అజింక్య రహానే డకౌటయ్యాడు. ఒడిషా బౌలర్లలో బిప్లబ్ సమంత్రే రెండు వికెట్లు పడగొట్టగా.. సూర్యకాంత్ ప్రధాన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. కాగా, శ్రేయస్ అయ్యర్ తిరిగి టెస్టుల్లోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు కష్టపడుతున్నాడు. పేలవ ఫామ్ కారణంగా ఇంగ్లండ్‌తో సిరీస్ అనంతరం జట్టులో చోటు కోల్పోయిన శ్రేయస్.. ఆతర్వాత సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ప్రస్తుతం టీమిండియాలో రీ ఎంట్రీనే లక్ష్యంగా శ్రేయస్ రంజీట్రోఫీలో ఆడుతున్నాడు. శ్రేయస్ వరుస సెంచరీలు చేసి సెలెక్టర్లకు సవాలు విసిరాడు. టీమిండియా మిడిలార్డర్ బలహీనంగా కనబడుతున్న తరుణంలో శ్రేయస్ సెలెక్టర్ల పాలిట ఆశాకిరణంగా కనిపిస్తుంటాడు. మరోవైపు శ్రేయస్‌ను తన ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ ఇటీవలే వదిలించుకున్న విషయం తెలిసిందే. శ్రేయస్ కేకేఆర్‌ను గత సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిబెట్టినా అతన్ని కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. నవంబర్ 24, 25 తేదీల్లో జెద్దా వేదికగా జరిగే ఐపీఎల్ 2025 మెగా వేలంలో శ్రేయస్ పాల్గొంటాడు. శ్రేయస్ రూ. 2 కోట్ల బేస్ ప్రైజ్ విభాగంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. శ్రేయస్‌తో పాటు రిషబ్ పంత్, ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్, సిరాజ్ లాంటి 48 మంది భారతీయ స్టార్ క్యాప్డ్ ఆటగాళ్లు మెగా వేలంలో పాల్గొననున్నారు.



# ఆస్ట్రేలియాకు 'కొత్త' కెప్టెన్.. ప్రకటించిన సీఏ! కారణం ఇదే

పాకిస్తాన్‌తో టీ20 సిరీస్ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా తమ జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమించింది. వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్‌కు తొలిసారిగా సారథ్య బాధ్యతలు అప్పగించింది. అంతేకాదు.. పాక్‌తో మూడో వన్డేకు కూడా ఇంగ్లిస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని తెలిపింది. కాగా ఆస్ట్రేలియా ప్రస్తుతం స్వదేశంలో పాకిస్తాన్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడుతోంది. ఇందులో భాగంగా నవంబరు 4- నవంబరు 18 వరకు ఇరుజట్ల మధ్య మూడు వన్డేలు, మూడు టీ20ల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఈ క్రమంలో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా పాకిస్తాన్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది.

**జోష్ ఇంగ్లిష్ తాత్కాలికంగా కెప్టెన్‌గా**

ఇక శుక్రవారం(నవంబరు 8) అడిలైడ్ వేదికగా ఆసీస్- పాక్ మధ్య రెండో వన్డే జరుగనుంది. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా బుధవారం కీలక ప్రకటన చేసింది. పాక్‌తో ఆఖరి వన్డేతో పాటు.. టీ20 సిరీస్‌కు జోష్ ఇంగ్లిష్ తాత్కాలికంగా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని తెలిపింది.

**ప్యాట్ కమిన్స్ అందుకే దూరం**

కాగా నవంబరు 22 నుంచి ఆస్ట్రేలియా టీమిండియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ఆడనుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్ చేరాలంటే.. ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఇరుజట్లకు అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో పాక్‌తో రెండో వన్డే ముగిసిన తర్వాత కెప్టెన్ ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్ తదితరులు జట్టుకు దూరం కానున్నారు.వీరంతా భారత్‌తో టెస్టు సిరీస్‌కు సన్నద్ధం కానున్నారు. ఇక వీరి గైర్హాజరీ నేపథ్యంలో పేసర్లు స్పెన్సర్ జాన్సన్, జేవియర్ బార్ట్‌లెట్, వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఫిలిప్ వన్డే జట్టుతో చేరనున్నారు. ఇదిలా ఉంటే.. జోష్ ఇంగ్లిస్‌కు గతంలో ఆస్ట్రేలియా-'ఏ' జట్టుకు సారథ్యం వహించిన అనుభవం ఉంది.

**వన్డేల్లో 30వ సారథిగా**

అయితే, సీనియర్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం మాత్రమ ఇదే మొదటిసారి. ఇక తాజా నియామకంతో ఆస్ట్రేలియా జట్టుకు వన్డేల్లో 30వ, టీ20లకు పద్నాలుగో కెప్టెన్‌గా ఇంగ్లిస్ చరిత్రకెక్కనున్నాడు. ఇంగ్లిస్ తన బాధ్యతలను చక్కగా నిర్వర్తించగలడనే నమ్మకం తమకు ఉందని ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు. అదే విధంగా.. జట్టులోని సీనియర్లు ఆడం జంపా, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టొయినిస్ నుంచి ఇంగ్లిస్‌కు పూర్తి సహకారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇదిలా ఉంటే ఆసీస్ టీ20 రెగ్యులర్ కెప్టెన్ మిచెల్ మార్ష్ పాక్‌తో సిరీస్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.

**పాకిస్తాన్‌తో వన్డేలకు ఆస్ట్రేలియా జట్టు**

ప్యాట్ కమిన్స్ (కెప్టెన్ - మొదటి రెండు మ్యాచ్‌లకు), జోష్ ఇంగ్లిస్ (కెప్టెన్ - మూడవ మ్యాచ్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్ (మూడవ మ్యాచ్ మాత్రమే), కూపర్ కొన్నోలీ, జేక్ ఫ్రేజర్-మెగర్క్, ఆరోన్ హార్డీ, జోష్ హాజిల్‌వుడ్ (రెండవ మ్యాచ్ మాత్రమే), స్పెన్సర్ జాన్సన్ (మూడవ మ్యాచ్ మాత్రమే), మార్నస్ లబుషేన్ (మొదటి రెండు మ్యాచ్‌లు మాత్రమే), గ్లెన్ మాక్స్‌వెల్, లాన్స్ మోరిస్, జోష్ ఫిలిప్ (మూడవ మ్యాచ్ మాత్రమే), మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్ (మొదటి రెండు మ్యాచ్‌లు మాత్రమే మాత్రమే), మిచెల్ స్టార్క్ (తొలి రెండు మ్యాచ్‌లు మాత్రమే), మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా.

**పాకిస్తాన్‌తో టీ20లకు ఆస్ట్రేలియా జట్టు**

సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, టిమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెగర్క్, ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్ (కెప్టెన్), స్పెన్సర్ జాన్సన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా.

భారత ప్రొఫెషనల్ బాక్సర్ మన్‌దీప్ జాంగ్రా అంతర్జాతీయ బాక్సింగ్ వేదికపై అపూర్వ విజయం సాధించాడు. ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య (డబ్ల్యూబీఎఫ్) సూపర్ ఫెదర్ వెయిట్‌లో మన్‌దీప్ ప్రపంచ చాంపియన్‌గా ఆవిర్భవించాడు. కేమన్ ఐలాండ్స్‌లో జరిగిన ఈ ఈవెంట్ టైటిల్ పోరులో బ్రిటన్ బాక్సర్ కొనొర్ మెకింటోష్‌ను మన్‌దీప్ కంగుతినిపించాడు. 31 ఏళ్ల ఈ హరియాణా స్టార్ పంచ్ పవర్ ముందు బ్రిటన్ ప్రత్యర్థి నిలువలేకపోయాడు. ఆరంభ రౌండ్ నుంచి ప్రత్యర్థిపై ముష్టిఘాతాలు కురిపించిన భారత బాక్సర్ మొత్తం పది రౌండ్ల పాటు మెకింటోష్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగాడు. రౌండ్ రౌండ్‌కు తన పంచ్ పదును పెరిగిపోవడంతో ప్రత్యర్థికి ఎటు పాలుపోలేదు. అమెచ్యూర్ సర్క్యూట్‌లో 12 సార్లు రింగ్‌లోకి దిగితే కేవలం ఒకే ఒక్కసారి ఓడిన మన్‌దీప్ 11 సార్లు ఘనవిజయం సాధించాడు. కాగా2014 గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో జాంగ్రా రజత పతకం గెలిచాడు. మాజీ ఒలింపిక్ రజత పతక విజేత రాయ్ జోన్స్ జూనియర్... మన్‌దీప్‌ను చాంపియన్‌గా మలిచాడు. 'నా కెరీర్లోనే ఇదే అతిపెద్ద విజయం. ఎన్నో ఏళ్లపాటు కఠోరంగా శ్రమించినందుకు దక్కిన ఫలితమిది. భారత ప్రతిష్ట పెంచిన విజయమిది. నన్ను ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు' అని మన్‌దీప్ వ్యాఖ్యానించాడు.





# ఒకే జట్టుకు ఆడనున్న టీమిండియా- పాక్ ఆటగాళ్లు?

## మళ్లీ టోర్నీ నిర్వహించేందుకు ఆఫ్రికా క్రికెట్ సంఘం ప్రయత్నాలు

బెనోనీ (దక్షిణాఫ్రికా): సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి ఆఫ్రో-ఆసియా కప్ నిర్వహించే దిశగా చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు రెండుసార్లు జరిగిన ఈ కప్‌ను పునరుద్ధరించాలని ఆఫ్రికా క్రికెట్ సంఘం (ఏసీఏ) ప్రయత్నాలు చేస్తోంది. దీనికి సంబంధించి ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీతో)తో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. 2005లో తొలిసారి దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన ఆఫ్రో ఆసియా కప్ 'డ్రా'గా ముగియగా... 2007లో భారత్ వేదికగా జరిగిన టోర్నీలో ఆసియా జట్టు విజేతగా నిలిచింది. షెడ్యూల్ ప్రకారం 2009లో కెన్యా వేదికగా మూడో ఎడిషన్ జరగాల్సి ఉన్నా అది సాధ్యపడలేదు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఇప్పుడు మళ్లీ దీనిపై చర్చ జరుగుతోంది. 'ఆఫ్రో-ఆసియా కప్ ద్వారా కేవలం ఆటే కాదు... రెండు సంఘాలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది' అని ఏసీఏ తాత్కాలిక చైర్మన్ తవెంగ్వా ముకులాని అన్నాడు. జింబాబ్వే క్రికెట్ సంఘం అధ్యక్షుడిగానూ పని చేస్తున్న తవెంగ్వా దీని కోసం చర్చలు జరుగుతున్నాయని వెల్లడించాడు. 'ఆసియా క్రికెట్ కౌన్సిల్‌తో ఈ కప్ గురించి చర్చ జరుగుతుంది.

ఆఫ్రికా వాసులంతా ఈ టోర్నీని తిరిగి తీసుకు రావాలని కోరుకుంటున్నారు' అని తవెంగ్వా పేర్కొన్నాడు. 2005లో జరిగిన ఆఫ్రో-ఆసియా కప్‌లో ఆసియా జట్టుకు అప్పటి పాకిస్తాన్ సారథి ఇంజమాముల్ హక్ సారథిగా వ్యవహరించగా... భారత్ నుంచి రాహుల్ ద్రవిడ్, ఆశిష్ నెహ్రా, అనిల్ కుంబ్లే పాల్గొన్నారు. ఇక 2007 లో జరిగిన టోర్నీలో భారత్ నుంచి ధోనీ, సౌరవ్ గంగూలీ, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ పాల్గొనగా... పాక్ జట్టు నుంచి మొహమ్మద్ యూసుఫ్, షోయబ్ అక్తర్, మొహమ్మద్ ఆసిఫ్ ప్రాతినిధ్యం వహించారు. ఈసారి ఆఫ్రో-ఆసియా కప్‌ను ఐపీఎల్ తరహాలో నిర్వహించాలని భావిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఎక్కడ నిర్వహించాలి, ఎప్పుడు నిర్వహించాలి, ఎలాంటి పద్ధతిలో ముందుకు వెళ్లాలి అనే దశ వరకు చర్చలు జరగనట్లు సమాచారం. కాగా... సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్‌తో భారత్ ద్వైపాక్షిక సిరీస్‌లే ఆడటం లేదు. అలాంటిది ఇప్పుడు ఇరు దేశాల ఆటగాళ్లు కలిసి ఒకే జట్టుకు ప్రాతినిధ్యం వహించడం అంటే అది అంత సులభం మాత్రం కాదు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com